స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

సమీక్ష

సంపుటి : 78 సంచిక 9 2-3-2007 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-




D.R. UTTHAMA HOTEL
Winner of EXCELLENCE AWARD 2004; 05 & 06



INDRALOK, A Banquet Hall
Nellore - 524 003. Ph. 0861 - 2317777

శాసనమండలి ఎన్నికల్లో...

ముఖ్యమంత్రిని ధిక్కరిస్తున్న ఎమ్మెల్యేలు?



**ఎక్కడ నుంచి వచ్చింది వీరికింత ధైర్యం?
తన మాటను గడ్డి పోచ క్రింద తీసిపారేసే
ఎమ్మెల్యేల పట్ల ముఖ్యమంత్రి వైఖరి ముందు
ముందు ఎట్లా వుండబోతుంది?**

సాఫీగా సాగి పోతాయనుకున్న శాసనమండలి ఎన్నికలు సంక్లిష్టంగా మారిపోయాయి. అసలు పోటీయే వుండదనుకున్న నెల్లూరు స్థానిక సంస్థల నియోజక వర్గంలో తీవ్రమైన పోటీ నెలకొన్నది. ఎంత వెతికినా నామకార్థం పోటీ నిలపడానికి కూడా అభ్యర్థి దొరకక అవమానాల పాలైన తెలుగుదేశం పార్టీకి బంగారు పిచ్చుక చేజిక్కింది. కాంగ్రెస్ అభ్యర్థిగా సివి శేషారెడ్డి ఎంపికను ప్రతిఘటించిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు అభ్యర్థుల చేత నామినేషన్లు వేయించారు. ఈ పరిణామాలన్నీ కలిసి జిల్లా కాంగ్రెస్‌లో తుఫాన్లు సృష్టిస్తున్నాయి.

సివి శేషారెడ్డికి టిక్కెట్ ఇవ్వడానికి లేదని సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకరరెడ్డి పెట్టిన ఆంక్ష ఈ వాయుగుండానికి కేంద్ర బిందువు. శాసనసభ ఎన్నికల సమయంలో తెలుగుదేశం నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన ప్రభాకర రెడ్డికి, సివి శేషారెడ్డికి దక్కాల్సిన సర్వేపల్లి టిక్కెట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. జీవితమంతా కాంగ్రెస్ సేవలో గడిపిన తనకు అన్యాయం చేసి కొత్తగా వచ్చిన వారికి టిక్కెట్ ఇవ్వడమేమిటని ఆవేదన చెందాడు సివి శేషారెడ్డి. ఆయన్ను ఓదార్చడానికి అప్పట్లో ప్రభాకరరెడ్డి కొన్ని హామీలు ఇచ్చాడు కానీ వాటిని నెరవేర్చలేదు. ఆ ఎన్నికలలో తనను ఓడించడానికి సివి శేషారెడ్డి కుట్ర పన్నాడన్నది ప్రభాకరరెడ్డి ఆరోపణ. అదే సమయంలో నేదురుమల్లి జనార్దనరెడ్డి, వైఎస్ రాజశేఖరరెడ్డిలిరువురు కూడా సివికి హామీ ఇచ్చారు, శాసనమండలిలో నీకు స్థానం ఖాయం అని. ఆ మాట నిలబెట్టుకోవడం కోసమే ఇప్పు

కొరవ 14పేజీలో

కులం మచ్చ చెరుపుకోను కుల వివక్ష నిరసన దీక్ష?

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి బివి రాఘవులు, కుల వివక్షతకు వ్యతిరేకంగా నిరసన దీక్ష చేపట్టారు. రాష్ట్రంలో దళిత కులాల వారికి అన్యాయం జరుగుతుందన్నది ఆయన ఆరోపణ. దాన్ని సరిదిద్దాలన్నది కోరిక. నాలుగంటే నాలుగు రోజులు అన్న పానీయాలు మాని సత్యాగ్రహం చేసిన తర్వాత, ముఖ్యమంత్రి హామీ ఇచ్చారనే ప్రకటనతో దీక్ష విరమించారు. చూసే వారికి ఇదంతా ఒక నాటకం వలె కన్పించింది. సిపిఎం వంటి పార్టీలు ఇటువంటి రాజకీయ నాటకాలకు పూనుకోవలసిన అగత్యం ఎందుకు ఏర్పడిందన్నది ప్రశ్న.

కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని మనసా వాచా కర్మణా ఆచరించేవాడు బివి రాఘవులు. ఆయనకు వ్యక్తిగత జీవితమంటూ ఏదీ లేదు. అంతా పార్టీమయమే. నివాసం, తిండి, నిద్ర కూడా పార్టీ ఆఫీసులోనే. అత్యంత సాధారణ జీవితం. ఏ మాత్రం ఆడంబరాలు వుండవు; ఎటువంటి స్వార్థమూ కన్పించదు. అంత ఆదర్శప్రాయమైన జీవితం గడిపే వాడి మీద కూడా కులపక్షపాతి అనే ముద్ర వేయగలిగాడు ముఖ్యమంత్రి. ఆయన పుట్టుక రీత్యా కమ్మ కులస్తుడు కావడంతో, రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నప్పుడల్లా, కమ్మ కుల పిచ్చితో చంద్రబాబును నెత్తిన పెట్టుకొంటున్నాడని; ఆ కుల గజ్జితోనే ఈనాడు రామోజీరావుకు వత్తాసు పలుకుతున్నాడని ప్రచారం చేయడం అలవాటు చేసుకున్నాడు ముఖ్యమంత్రి. పిసిసి అధ్యక్షుడు కె.కేశవరావుకూడా ఇదే అర్థం వచ్చేటట్లు పలుమార్లు ప్రకటనలు చేశాడు. దాన్ని అడ్డుకోవడం రాఘవులు తరం కాలేదు. రాష్ట్రమంతా దీనిపై చర్చ జరిగిపోతూ వుంది. నీచమైన ఈ కులమచ్చ తొలగించుకోవడానికే ఆయన ఈ దీక్ష తలపెట్టాడని పరిశీలకుల అభిప్రాయం. అయితే, ఆ లక్ష్యం నెరవేరిన సూచనలు కన్పించడం లేదు. చాలా అసంబద్ధమైన కోరికతో, ఏ మాత్రం అనువుకాని సమయంలో ఈ సత్యాగ్రహం తల పెట్టాడు రాఘవులు. ఆయన కోరికను ముఖ్యమంత్రి

సిపిఎం రాఘవులుకు కష్టాలు

కొరవ 14పేజీలో

చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల గౌరవనీయ పట్టభద్రులకు విజ్ఞప్తి



శాసనమండలి ఏర్పాటు లక్ష్యం నెరవేరాలనే
సదాశయంతో ఆదర్శ వ్యక్తిత్వం,
నిస్వార్థ సేవాతత్పరత
మరియు సమాజాభివృద్ధి ఆసక్తి, అర్హతగా
న్యాయవాది
శ్రీ దేశాయిశెట్టి హనుమంతరావును
తెలుగుదేశం పార్టీ, అనేక ప్రజా సంఘాలు మరియు
స్వచ్ఛంద సేవాసంస్థలు బలపరుస్తున్నాయి.
గౌరవనీయులైన పట్టభద్రులు మీ అమూల్యమైన
ప్రథమ ప్రాధాన్యతా ఓటు వేసి
శ్రీ దేశాయిశెట్టి హనుమంతరావును
అఖండ మెజారిటీతో గెలిపించ ప్రార్థన.

బ్యాలెట్ పేపరు మొదటి సంఖ్య 2

పోలింగ్ తేది 17.03.2007



శ్రీ దేశాయిశెట్టి హనుమంతరావు
న్యాయవాది
చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల పట్టభద్రుల
నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి.
0861-2331060, 9849286265.
మిత్రులు మరియు శ్రేయోభిలాషులు
చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు.

70 ఏళ్లక్రితం ఈ వారం

శాసనసభ ఎన్నికలు - కాంగ్రెస్ విజయదుందుభి

మొత్తం స్థానములు : 215 ఫలితములు ప్రకటింపబడిన 161లో 115 స్థానములు కాంగ్రెస్‌కు లభించెను.

దిగ్గజాలను ఓడగొట్టిన ధీరులు

బెజవాడ గోపాలరెడ్డిగారు శాసన సభాధ్యక్షుడైన బెజవాడ రామచంద్రారెడ్డి గారిని 13,559 ఓట్ల భేదముతో ఓడగొట్టిరి. వి.వి.గిరి గారు ప్రధానమంత్రి పుంగవులు బొబ్బిలి రాజాగారిని 6666 ఓట్ల భేదముతో ఓడగొట్టిరి.

26-2-1937

పేజీలు: 8 వెల: 0-1-0

ముక్కపూడి పల్లమరాజా, పిఠాపురం మహరాజాగారిని 7726 ఓట్ల భేదముతో ఓడగొట్టిరి. బద్దెపూడి వెంకటనారాయణరెడ్డి గారు (నెల్లూరు జిల్లా జమీన్‌రైతు సంఘాధ్యక్షుడు) వెంకటగిరి మహరాజ్ కుమార్ గారిని 1228 ఓట్ల భేదముతో ఓడగొట్టిరి. కళా వెంకట్రావు గారు పిఠాపురం యువరాజు గారిని ఘుమారు 9వేల ఓట్లతో ఓడించిరి. బత్తెన పెరుమాళ్లు నాయుడు గారు వెంకటగిరి కుమార రాజాగారిని 3845 ఓట్ల భేద ముతో ఓడగొట్టిరి.

కె.వరదాచారి గారు పానగల్ రాజాగారిని 14276 ఓట్ల భేదముతో ఓడగొట్టిరి. పుల్లెల శ్యామసుందరరావు గారు సర్ ఎ.పి.పాత్రో గారిని 9672 ఓట్ల భేదముతో ఓడగొట్టిరి. కె.శక్తివడివేలు గౌండర్ గారు ప్రభుత్వ మంత్రి సర్ పి.టి.రాజన్ గారిని 15370 ఓట్ల భేదముతో ఓడగొట్టిరి.

రెడ్డి గారిని ఓడించిన యోధులు

బెజవాడ రామచంద్రారెడ్డి గారిని జిల్లా బోర్డు వైస్ ప్రెసిడెంటుగా ఓడించిన గౌరవం గునిశెట్టి రోశయ్య శెట్టి గారికే దక్కింది. తాలూకా బోర్డు మెంబరుగా ఓడించిన గౌరవం లేబూరు సుబ్బరామిరెడ్డి గారికే దక్కింది.

సేద్యానికి చెదలు

ఆర్థిక మంత్రి చిదంబరం ప్రతిపాదించిన నూతన బడ్జెట్‌లో గొప్పగా చెప్పుకోవగింది ఏదీ కన్పించడం లేదు. సాదాసీదాగా వుందది. ఏ రంగానికి కూడా ప్రత్యేక ఉపకారం అంటూ లేదు. పన్నుల విషయంలోను ఉపశమనం లేదు. రైల్వే బడ్జెట్ ద్వారా లల్లుప్రసాద్ యాదవ్ యావత్ దేశ ప్రజల మనసు గెల్చుకొంటే, చిదంబరం కనీసం కార్పొరేట్ వర్గాల మెప్పు కూడా పొందలేక పోయాడు. అన్ని నిత్యావసర వస్తువుల ధరలూ కొండెక్కి కూర్చుని వున్న సమయమిది. పేద, మధ్యతరగతి వర్గాల వారు ఆర్థికమంత్రిని శాపాలు పెడుతున్నారు. పంజాబ్, ఉత్తరాంచల్‌లలో జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ ఘోరమైన ఓటమి పరాభవం ఎదుర్కోవడానికి ఈ ధరాఘాతం ఒక కీలక కారణం అని తెలిసి కూడా, వాటి విషయంపై మనసు పెట్టలేదాయన.

మరొక ప్రక్క దేశంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న తీవ్రమైన సంక్షోభస్థితికి అద్దం పట్టింది చిదంబరం బడ్జెట్ ప్రసంగం. గత కొన్ని సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగం పట్ల చూపుతున్న సవతితల్లి ప్రేమ ఎటువంటి దుష్ఫలితాలకు దారితీస్తుందో ఈ బడ్జెట్ ప్రసంగం, దాని ముందు ప్రకటించిన ఆర్థిక సర్వే ఫలితాలు వెల్లడించాయి. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయం వాటా కేవలం 18 శాతానికి పడిపోయిందని; వృద్ధిరేటు హీనాతి హీనంగా 2.7 శాతం దగ్గర నిలిచిపోతున్నదని ఒప్పుకున్నాడు ఆర్థికమంత్రి. అదే సమయంలో పరిశ్రమల రంగంలో 10 శాతం, సర్వీసు రంగంలో 11.2 శాతం అభివృద్ధి నమోదైంది. 1990 దశకం నుంచి ఆర్థిక సంస్కరణల పేరిట ప్రభుత్వ, ప్రయివేటు పెట్టుబడులన్నిటినీ ఈ రెండు రంగాలకు మాత్రమే తరలించడం వల్ల సేద్యానికి చెదలు పట్టిపోతున్నది. దేశంలో ఈనాటికీ నూటికి డెబ్భయి మంది ప్రజలు వ్యవసాయం మీదనే ఆధారపడి బ్రతుకుతున్నారని మర్చిపోతున్నారు ఆర్థిక మంత్రులు. 70 శాతం జీవించే రంగానికి స్థూల జాతీయోత్పత్తిలో కేవలం 18 శాతం వాటా మాత్రమే దక్కుతున్నదంటే, దానిపై ఆధారపడిన వారి జీవన ప్రమాణాలు రోజు రోజుకూ ఎంతగా క్షీణించి పోతున్నదీ అర్థం చేసుకోవచ్చు.

ఈ రంగం ఇంతగా క్షీణించి పోవడానికి గల కారణాలు కూడా ఆర్థిక సర్వే ఎత్తి చూపింది. పెట్టుబడులను తగ్గించి వేయడం, ఎరువుల వాడకాన్ని క్రమబద్ధీకరించక పోవడం, నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయలేక పోవడం, వ్యవసాయానికి తప్పనిసరి అయిన సబ్సిడీలను రద్దు చేస్తూ పోవడం, వ్యవసాయ ఉత్పత్తులకు విలువ సంతరించి పెట్టే సాంకేతిక పరిజ్ఞానం, మార్కెటింగ్ యంత్రాంగం, నిల్వ సామర్థ్యం పెంచకపోవడం వల్లనే వ్యవసాయ రంగం దీనస్థితిలో పడి పోతుందని ఒప్పుకున్నారు.

1960, 70 దశకాలలో అమలు చేసిన వ్యవసాయ విప్లవం తర్వాత, ఈ రంగంలో నూతన సాంకేతిక పరిణామాల అభివృద్ధికి, అన్వేషణకు ప్రయత్నాలు మానివేయడం వల్ల; పరిశోధనను పాడు పెట్టడం వల్ల దేశంలో సగటు పంటల ఉత్పత్తి హీనాతి హీనంగా వుంది. వారి పంట విషయమే తీసుకుంటే అమెరికాలో ఒక హెక్టారుకు 7.8 టన్నుల పంట పండుతుంటే, మనదేశంలో కేవలం 2.9 శాతం దిగుబడి సగటు మాత్రమే వస్తున్నది. ప్రపంచ సగటు కంటే కూడా హెక్టారుకు ఒక టన్ను తక్కువలో వున్నాము మనం. ఈ దిగుబడిని కనీసం రెట్టింపు చేయగలిగిన రైతుకు వ్యవసాయం గిట్టుబాటు అవుతుంది.

పరిశ్రమలు, పన్నులు, ఎగుమతులు వంటి రంగాలలో ఆర్థిక సంస్కరణలు అమలు చేసినట్లే, వ్యవసాయ రంగంలో కూడా సంస్కరణలు ప్రవేశ పెట్టవలసిన సమయం ఆసన్నమైంది. మన దేశంలో లభించే భూమి, నీరు, వాతావరణ సౌలభ్యాలను సక్రమంగా వాడుకొంటే, మొత్తం ప్రపంచానికి సరిపడే ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయగలుగుతాము. నూనె గింజలు, చెరకు, పండ్లు, కూరగాయలు వంటి ఇతర ఆహార పదార్థాల ఉత్పత్తిని వృద్ధి చేయగలిగితే ఆర్థికంగా రైతు జీవన ప్రమాణం ఎంతో పెరుగుతుంది. నీటి యాజమాన్యం, విత్తనాల ఉత్పత్తి, ఎరువుల వాడకం, అధిక దిగుబడి ఇచ్చే వంగడాలపై పరిశోధన వంటి చర్యల ద్వారా మాత్రమే వ్యవసాయ రంగంలో వృద్ధి సాధ్యం. అదే సమయంలో పండించే పంటను అంతర్జాతీయ మార్కెట్‌లో అమ్ముకోవడానికి వసతి కల్పించాలి. అందుకు తగిన నాణ్యత ప్రమాణాలను రైతుకు అలవాటు చేయాలి. మార్కెట్‌లో మంచి ధర వచ్చే వరకు పంటను నిల్వ చేసుకునే వసతి కల్పించాలి. రైతులకు పంట రుణాల పంపకంలో, ప్రకృతి వైపరీత్యాల నుంచి కాపాడే బీమా సౌకర్యం వర్తింపు చేయడంలో కూడా ప్రభుత్వాలు చేయవలసింది ఎంతో వుంది. వ్యవసాయ రంగంలో వృద్ధి క్షీణదశలో వుందని ఆర్థికమంత్రే స్వయంగా ఒప్పుకున్నాడు కాబట్టి, ఇకనైనా దాన్ని దారిలో పెట్టడానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు కేటాయించడం అవసరం. ఈ బడ్జెట్‌లో కొంతవరకు ఆ ప్రయత్నం చేశాడు చిదంబరం. అయితే అది సముద్రంలో నీటిబొట్టు మాత్రమే అని గ్రహించి, రాబోయే సంవత్సరాలలో బడ్జెట్ కేటాయింపులలో వ్యవసాయానికి సింహభాగం కేటాయించడం అవసరం.

50 ఏళ్లక్రితం ఈ వారం

పండిట్ నెహ్రూ అవసరం ఎంతైనా వుంది

ప్రధాని నెహ్రూకు విమాన ప్రమాదం తప్పిన సందర్భంలో కమ్యూనిస్టు అగ్ర నాయకుడు ఎస్.ఏ.డాంగే ఈ ప్రకటన గావించారు. "శ్రీ నెహ్రూ దేశానికి పెన్నిధి వంటి వ్యక్తి. వారు అన్ని ప్రమాదాలను అధిగమించాలి. విభేదాలున్నా నెహ్రూ యిప్పుడు యిక ముందు కూడా స్వాతంత్ర్య పరిరక్షణకు, దేశాభ్యుదయానికి అవసరమైన వ్యక్తి అని కమ్యూనిస్టు పార్టీ విశ్వాసం."

1-3-1957

పేజీలు: 12 వెల: 0-2-0

కమ్యూనిస్టులు కూడా నెహ్రూ నాయకత్వాన్ని ఎంత అవసరంగా భావిస్తున్నారో చూడండి. ఓటర్లారా! కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి నెహ్రూ నాయకత్వాన్ని బలపరచండి.

కాంగ్రెస్‌కు ఓటు జేసిన ఆదర్శ గ్రామం

వెంకటగిరి నియోజక వర్గంలోని అలిమిలి పోలింగు చరిత్రను సృష్టించింది. ఈ పోలింగులో మొత్తం 950 ఓట్లు వుండగా ఘుమారు 650 పోలు గావడమే గాక పోలయిన ఓట్లన్నీ ఒక్కటి పోకుండా కాంగ్రెస్‌కే వచ్చినవి. స్థానికంగా వున్న రెండు గ్రామ పార్టీలు కాంగ్రెస్ విజయానికి పోటీలుపడి కృషి సాగించినందువల్లనే ఈ ఫలితం.

పందికి ఏనుగు పిల్ల

ఆత్మకూరు హరిజనవాడలో ఫిబ్రవరి 10తేదీన, ఒక పందికి 5 పంది పిల్లలు, ఒక ఏనుగ పిల్ల పుట్టినవి. ఏనుగ పిల్ల మాత్రం 10 నిమిషాలు సేపు బ్రతికి వుండి తర్వాత చచ్చింది. తక్కిన 5 పంది పిల్లలు మాత్రం బ్రతికి వున్నవి. చచ్చిన ఏనుగ పిల్లకు తొండము, చెవులు, ఏనుగు పిల్ల మాదిరే వుండినవి.

– పరిటాల వెంకటసుబ్బయ్య

కాంగ్రెస్‌కు ఎదురుగాలి

రాష్ట్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుగాలి వీస్తున్నట్లు గ్రేటర్ విశాఖపట్నం, రాజమండ్రి కార్పొరేషన్లు, హిందూపురం మునిసిపాలిటీల్లో జరిగిన ఎన్నికలు నిరూపించాయి. ఇప్పుడు విశాఖపట్నంలో తెలుగుదేశం పార్టీకి మెజార్టీ వచ్చినా స్వతంత్రులను కొని అధికార పార్టీ మేయర్ పీఠమెక్కింది. హిందూపురంలో సిపిఐ సహకారంతో గట్టెక్కింది. రాజమండ్రిలో అధికార పార్టీ పూర్తిగా మట్టికరచింది. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కనువిప్పు కలిగితే మంచిది.

నెల్లూరు పి.అరుణకుమారి

ఎస్ఇజడ్‌లు ఎవరి కోసం?

ఇప్పటికే రియల్ ఎస్టేట్ రంగాన్ని మూడు ప్లాట్లు ఆరు అపార్ట్‌మెంట్లుగా పెంచి పోషిస్తున్న రాజకీయ నాయకులు ఎస్ఇజడ్‌లను కూడా అమితాశక్తితో ప్రోత్సహిస్తున్నారు. అమాయక రైతాంగం వారి భూముల ధరలకు రెక్కలొచ్చాయని ఎగిరి గంతేయవచ్చు. పారిశ్రామికాభివృద్ధి, వాటి వుత్పత్తుల దేశీయ

జనవాణి

వాడకం, ఎగుమతుల్లో అభివృద్ధి మొదలైన వాటిలో జత కలిపితే ఈ భూముల విలువ రేపు లక్షల కోట్లలో వుండవచ్చు. ఎవ్వటికైనా మనుషులకు మొదట అన్నం కావాలి. కూడు వుట్టించే మట్టి, దీన్ని పండించే రైతు లేనినాడు మిగిలినవి ఎన్ని వున్నా అవన్నీ నిరర్థకమే.

గూడూరు పి.రమణయ్య

పత్రికల నోరు నొక్కలేరు

పత్రికల నోరు నొక్కడానికి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన వివాదాస్పద వుత్తర్వు విషయమై తనకేమీ తెలియదని ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ప్రకటించడం ఆత్మహత్యా సదృశ్యం. అధికారికంగా ఒకసారి ఉత్తర్వులు ఇచ్చిన తర్వాత దాని వల్ల కలిగే మంచి, చెడు పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికల మీద సిఎంకు కోపం వుంటే అన్ని పత్రికలకు లక్ష్మణ రేఖలు గీయడానికి రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం పూనుకోవడం బరితెగింపే. ఈ ఉత్తర్వు తక్షణం వుపసంహరించుకోవడం చూస్తేనే, ఇది ఎంత దుర్మార్గమైనదో అర్థం చేసుకోవచ్చు. ప్రజలకు మేలు చేకూర్చాలనే సదుద్దేశ్యంతో వార్తలు వ్రాసిన వారికీ ఈ జీవోతో కేసుల బెడద తప్పదు. ఏది ఏమైనా ఏలిన వారికి ఇష్టమైన వార్తలే పత్రికల్లో రావాలనుకోవడానికి రాష్ట్రం రాజశేఖర్ రెడ్డి సొంత జాగీరు కాదు.

కావలి సయ్యద్ షబ్బీర్

విద్యాశాఖ - వివాదాస్పద ఉత్తర్వులు

కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టాక తీసుకొంటున్న అసంబద్ధ నిర్ణయాలు ప్రజలను గందరగోళ పరుస్తున్నాయి. విద్యాశాఖలో నెలకో నిర్ణయం తీసుకొంటూ విద్యార్థుల తల్లితండ్రులను అయోమయానికి గురి చేస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రతియేటా డియస్సీ నిర్వహించి ఖాళీలను పూరించేవారు. గత మూడేళ్లుగా ఒక్కసారి కూడా డియస్సీ నిర్వహించక బోధనేతర సిబ్బందితో పాఠాలు చెప్పిస్తున్నారు. పదో తరగతికి సిలబస్ తగ్గిస్తాం, ఆరు పేపర్లు పెడతాం. ఉన్నత పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఒకటో తరగతి నుంచి ఆంగ్లబోధన వంటి పొంతనలేని వుత్తర్వులతో ఏ రోజున ఏ వుత్తర్వులు అమలు చేయాలో విద్యాశాఖాధికారులకే దిక్కు తోచడం లేదు.

బోగోలు వై.వి.రమణయ్య

చిల్డ్రన్స్ పార్కు రోడ్డు దురాక్రమణ

నెల్లూరు చిల్డ్రన్ పార్కు రోడ్డును ఇసుక, గ్రావెల్ వ్యాపారులు దురాక్రమిస్తున్నారు. లారీలతో ఇసుక, గ్రావెల్ తెచ్చి ఇక్కడ గుట్టలుగా పోసి అమ్ముతున్నారు. ఈ రోడ్డులోనే అసభ్యకరమైన బోర్డులు కూడా వెలిశాయి. ఈ రోడ్డుపై ఉదయం, సాయంత్రం పురుషులు, స్త్రీలు వాకింగ్ వెళ్తుంటారు. రోడ్డు దురాక్రమణల పాలవడంతో సామాన్య జనం నడవడం కష్టంగా వుంది. ఈ విషయమై ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. ఇలా అయితే ఎలా?

నెల్లూరు ఎం.నరసింహులునాయుడు, మాజీ జిల్లా జడ్జి

నెల్లూరు ముచ్చట్లు విశేషాలు

రామనారాయణరెడ్డి కుమారుని రుబాబు!

నెల్లూరు నగరంలోని అన్ని పోలీస్టేషన్లపై రాపూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి కుమారుని పెత్తనం ఎక్కువయ్యింది. ఎమ్మెల్యే కుమారునికి ఎదురు చెబితే ఎక్కడ ఇబ్బందుల్లో పడతామన్న భయం నగరంలో పనిచేస్తున్న సిఐ, ఎస్ఐలు, పోలీసుల్లో బయలుదేరింది. వారం రోజుల క్రిందట బాలాజీనగర్ పోలీసులు ఓ దాడి కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తీసుకొచ్చారు. వెనువెంటనే రామనారాయణరెడ్డి కుమారుడొచ్చి లాకప్ తీసి వారిని తీసుకెళ్లిపోయాడు. ఈ చోద్యాన్ని పోలీసులు చూస్తుండడం తప్ప కిక్కురు మనలేదు. నగరంలో ఎమ్మెల్యే గారి కుమారుడి కారు కనపడగానే నగర సిఐ, ట్రాఫిక్ ఆర్ఐలు సెల్యూట్ కొట్టడాన్ని జనం విస్తుపోతూ చూస్తున్నారు.

ట్రాఫిక్‌లో ఇక కుర్ర పోలీసులు

నెల్లూరు నగర ట్రాఫిక్ నడతలో మార్పు చేర్పులు చేసిన ఎస్పీ లక్ష్మీరెడ్డి మరో ప్రయోగానికి సిద్ధపడ్డారు. నగర ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తున్న 40 ఏళ్ల పైబడిన కానిస్టేబుళ్లందరినీ బదలీ చేయాలని నిశ్చయించారు. 33 సంవత్సరాలలోపు వారైతే ట్రాఫిక్ డ్యూటీ బాగా చేస్తారన్న అభిప్రాయానికి వచ్చిన ఎస్పీ ఈ మార్పుకు శ్రీకారం చుట్టినట్లున్నారు. ఎస్పీ కొత్త ఆలోచన దీర్ఘకాలంగా ట్రాఫిక్ డ్యూటీలు చేస్తున్న వయసు మళ్లిన కానిస్టేబుళ్లలో కలకలం రేపుతుంది.

బాలాజీనగర్ పోలీసులు మారేట్లు లేరు

సివిల్ కేసుల వ్యవహారంలో తలదూర్చి, కడప రౌడీలతో కుమ్మక్కయ్యి తమ స్టేషన్‌లోని సిఐ, ఎస్ఐలు సస్పెండ్ అయ్యాక కూడా నెల్లూరు బాలాజీనగర్ పోలీసుల ధోరణి మారలేదు. తాజాగా మరో వివాదంలో వారు కూరుకపోయి న్యాయమూర్తి చేత అక్షింతలు వేయించుకున్నారు. నాలుగు రోజుల క్రితం బాలాజీనగర్ పోలీసులు నలుగురు వ్యభిచారులను అరెస్ట్ చేశారు. కాని వీరిలో ఒక మహిళను వదిలేసి, వినామీని కోర్టులో హాజరు పర్చారు. ఈ విషయమై ఆకాశరామన్న ఒకరు మెజిస్ట్రేట్‌కు టెలిగ్రామ్ ఇవ్వడంతో న్యాయమూర్తి ఆలోచనలో పడ్డారు. ఈ విషయమై సవివర దర్యాప్తుతో నివేదిక ఇవ్వమని సిఐ ప్రసాద్‌ను కోరారు. లేనివక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకొంటానని హెచ్చరించారు.

రత్నం హైస్కూల్ వార్షికోత్సవం

నెల్లూరు సరస్వతినగర్‌లోని రత్నం హైస్కూల్ వార్షికోత్సవం ఫిబ్రవరి 24, 25తేదీల్లో కస్తూరిబా కళాక్షేత్రంలో ఘనంగా జరిగింది. భారీ స్థాయి ఏర్పాట్ల మధ్య పిల్లలు ప్రదర్శించిన ఆట, పాటా ఆహూతులను ఆకట్టుకొన్నాయి. జిల్లా కలెక్టర్ రవిచంద్ర ముఖ్య అతిథిగా ఈ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. రత్నం విద్యా సంస్థల అధినేతలు పద్మావతి, వేణుగోపాల్, డాక్టర్ కృష్ణకిషోర్, రమ, వాసంతి కార్యక్రమాలు ఆద్యంతం విజయవంతమయ్యేందుకు శ్రమించారు.

ఆంజనేయరెడ్డికి పదవి

బిజెపిలో వున్నాడా లేడా అని పలువురు సందేహపడుతుండిన ఆ పార్టీ సీనియర్ నేత కర్నాటి ఆంజనేయరెడ్డి ఎట్టకేలకు బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆంజనేయరెడ్డి బిజెపిలో పాతకాపు. కాని ఆ పార్టీలో మరో నేత సురేష్‌రెడ్డి దెబ్బకు వెనుకబడి పోయాడు. స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని ఆంజనేయరెడ్డికి దగ్గరగా వుండే ఆమంచర్ల శంకరనారాయణ, ఆచార్య ఆదిత్య పార్టీ ధిక్కార అభ్యర్థుల నామినేషన్ వేయడంతో ఆఖరిపు చూడకుండా ఆంజనేయరెడ్డిని కిసాన్ మోర్చా మోకుతో కట్టేశారు.

రవి దయాబిటిస్ రీసెర్చ్ సెంటర్

గతంలో మూడు హాళ్ల వీధిలో షుగర్ వ్యాధిగ్రస్తులకు చక్కని వైద్యం అందిస్తుండిన డాక్టర్ వివిఎన్ రవిశంకర్ కొత్తగా కస్తూరిదేవి నగర్‌లో కట్టిన రవి దయాబిటిస్ రీసెర్చ్ సెంటర్‌ను 22తేది నెల్లూరు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి రిబ్బన్ కట్ చేశారు. షుగర్ వ్యాధిగ్రస్తుల కోసం అత్యాధునిక వసతులన్నీ ఈ రీసెర్చ్ సెంటర్‌లో కల్పించారు.

శేగు షణ్ముగరావు ఎన్నిక

నెల్లూరు ఆర్యవైశ్య సంఘ నగరాధ్యక్ష పదవికి ప్రతిష్టాకరంగా 25తేది జరిగిన ఎన్నికల్లో స్టోన్‌హౌస్ పేటలోని వైశ్య ప్రముఖుడు శేగు షణ్ముగరావు విజేతగా నిల్చారు. గత మాసం రోజులుగా ఈ ఎన్నికలను పురస్కరించుకొని నగరంలో పోటాపోటీగా ప్రచారాలు జరిగాయి.

గుండెపోటుతో కానిస్టేబుల్ మరణం

కోర్టుకు తీసుకవెళ్తుండిన నిందితుడు తప్పించుకోవడంతో భయపడిపోయిన కానిస్టేబుల్ గుండెపోటుతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. కోవూరుకు సమీపంలోని జమ్మిపాళెంకు చెందిన వెంకటరమణయ్య ఓ కిడ్నాప్ కేసులో నిందితుడు. ఇతన్ని 24తేది కోర్టులో హాజరు పర్చను రవికుమార్ అనే కానిస్టేబుల్ తీసుకొస్తుండగా తప్పించుకొన్నాడు. ఉన్న తాధికారులు వుద్యోగం నుంచి సస్పెండ్ చేస్తారని భయపడిపోయిన కానిస్టేబుల్ ప్రాణాలొదిలే శాడు. రవికుమార్‌కు భార్య, పాప వున్నారు.

కానిస్టేబుళ్ల బదలీ

ఏళ్ల తరబడి బదలీలు లేక నెల్లూరు నగరంలోనే పాతుకపోయి పని చేస్తున్న పలువురు కానిస్టేబుళ్లను ఎస్పీ లక్ష్మీరెడ్డి బదలీ చేశారు. టూటౌన్ పోలీ స్టేషన్‌లోనే 10 ఏళ్ల నుంచి బదలీలు లేకుండా వుండిన పది మందిని ఎస్పీ మొత్తం మీద నగరం దాటేలా చేశారు.

గుడిలో చోరీ

నెల్లూరు - జొన్నవాడ రోడ్డులోని నవబాలదుర్గాదేవి గుడిలో 23తేది జరిగిన దోపిడీ, కావలాదారుల హత్య సంచలనం సృష్టించింది. దోపిడీ దొంగలు గుడిలో కావలా వుంటున్న వెంగయ్య (70), నాగమ్మ (67) దంపతులను కిరాతకంగా హత్య చేశారు. గుడిలో వుండిన 20వేల రూపాయల నగదు, నగలు పట్టుకెళ్లారు. హుండీని పగులగొట్టేశారు.

కొరవ 14వ పేజీలో

తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజక వర్గం నుంచి పోటీ చేస్తున్నవారు

నెల్లూరు వీరులు	ప్రకాశం వీరులు
1. నేదురుమల్లి భానుశేఖర్‌రెడ్డి	17. వి.సూర్యనారాయణ
2. ముప్పరాల వెంకటాచలం	18. డాక్టర్ కిషోర్ శేఖర్‌రెడ్డి
3. ఆమంచర్ల శంకరనారాయణ	19. డి.హనుమంతరావు
4. ఆచార్య ఆదిత్య	**చిత్తూరు వీరులు**
5. వెదనపర్తి శ్రీనివాసులురెడ్డి	20. వి.రామచంద్ర విజయసాగర్
6. నీలం సురేంద్రబాబు	21. వి.వెంకటరామ్
7. వి.బాలసుబ్రహ్మణ్యం	22. జి.బాలసుబ్రహ్మణ్యం
8. డి.హనుమంతరావు	23. జె.మధుసూదన్
9. దువ్వూరు రాధాకృష్ణారెడ్డి	24. జె.అశోక్‌రామ్
10. పూల చంద్రశేఖర్	25. పి.డి.ఎల్.రవికుమార్
11. డాక్టర్ మాదాల వెంకటేశ్వరరావు	26. ఎం.ఆర్.సి.రెడ్డి
12. యు.వెంకమరాజు	27. జి.మాల్యాద్రి
13. పుచ్చపల్లి నాగరాజు	28. సిహెచ్ రాంబాబు
14. ఎం.సుబ్బారావు	29. డి.రాంభూపాల్‌రెడ్డి
15. జొన్నా పవనకుమారి	30. బద్దెల శ్రీరాములు
16. బి.స్వర్ణలతారెడ్డి	31. బత్తెల పున్నయ్య

ఉపాధ్యాయ నియోజక వర్గం నుంచి బరిలో వున్న ప్రముఖులు

1. కె.శ్యామసుందరావు (ప్రకాశం)	7. వై.వి.రామిరెడ్డి (నెల్లూరు)
2. గోన ఆశీర్వాదం (ప్రకాశం)	8. ఎస్.రాజశేఖర్‌నాయుడు (చిత్తూరు)
3. కోడూరు రవీంద్రారెడ్డి (నెల్లూరు)	9. ఎ.చిన్న సిద్ధయ్య (గుంటూరు)
4. పి.వి.అరుణాచలం (చిత్తూరు)	10. రావినూతల విశ్వనాథం(ప్రకాశం)
5. డి.రామిరెడ్డి (ప్రకాశం)	11. జి.పెంచలయ్య (నెల్లూరు)
6. రావుల చంద్రారెడ్డి (చిత్తూరు)	12. ఎస్.ఆనందనాయుడు (చిత్తూరు)

ద్వితీయ వార్షికోత్సవ శుభవేళ

మమ్ము ఆదరించి, అభిమానిస్తున్న ప్రతి ఒక్కరికీ
మా హృదయపూర్వకకృతజ్ఞతలు తెలియజేస్తూ..
భవిష్యత్తులో కూడా మీ అభిమానాన్ని ఆదరణను ఆకాంక్షిస్తూ..

HOTEL PRESIDENT'S INN
Near V.R.C. Centre, NELLORE. Ph : 2304040, 2337770

ప్రత్యేకతలు
★ విశాలమైన ఎ.సి. / నాన్-ఎ.సి. రూములు
★ ఎగ్జిక్యూటివ్ సూట్స్
★ విశాలమైన కాన్ఫరెన్స్ హాలు
★ మినీ కాన్ఫరెన్స్ హాలు
★ విశాలమైన పార్కింగ్ సదుపాయం



PRINCES FAMILY RESTAURANT
నెల్లూరు నగరంలో అతిపెద్ద ఫ్యామిలీ రెస్టారెంట్

మేనవి వచ్చేస్తోంది!
ఇప్పటి వరకు నెల్లూరీయులు
రుచి చూడని బాంబే డిజైనర్స్‌వే
తయారు చేయబడిన నోరూరించే
ఐస్‌క్రీమ్‌లు
Exclusive Bombay Design ICE CREAMS
ఎన్నో... ఎన్నెన్నో... మీ కోసం! విచ్చేయండి!

"ప్రిన్సెస్" కి
సకుటుంబ సమేతంగా విచ్చేయండి!
ఇక ఆనందం మీ వెంటే!

☆ Mocktails
☆ Sodapops
☆ Deserts
☆ Sundeas

CREAMY iNN
ICE-CREAMS, MOCKTAILS, SODAPOPS, DESERTS

ప్రథమ వార్షికోత్సవం
DIABETES CARE CENTRE
డా॥ మాధవ్స్ డయాబెటిస్ కేర్ సెంటర్
గాంధీబొమ్మ సాయిబాబా మందిరం దగ్గర, గాంధీనగర్, నెల్లూరు.
ఫోన్: 2316090, సెల్: 9949406090
5.3.2007తేది ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా
మా పేషంట్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మరియు సహ డాక్టర్లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు
వార్షికోత్సవం సందర్భంగా మొత్తం నెల మొత్తం
ఫ్రీ రక్తపరీక్ష సదుపాయము
మరియు అన్ని రకాల పరీక్షలందు
50% రాయితీ ఇవ్వబడును.



డా॥ మాధవ్ పావులూరి,
M.B.B.S., Dip.Diab (NIMS)
షుగర్ వ్యాధి నిపుణులు

జ్ఞాపికలతో జ్ఞాపకాల దొంతరలు

జీవితంలో ఎన్నో మధురఘట్టాలు, తీపి జ్ఞాపకాలు జీవితకాలం గుర్తుంచుకోవాల్సిన సన్మానాలు, సత్కారాలు జరుగుతుంటాయి. వీటిని గుండెల్లో మధుర స్మృతిగా పదిల పరచుకొన్నా కంటికి ఎదురుగా కనపడుతూ, పదిమందికి చెప్పుకొనేందుకు జ్ఞాపికలనేవి ఎంతో ముఖ్యమైనవి. ఎంత పెద్ద సన్మానం అయినా, సత్కారమైనా జ్ఞాపిక లేకుంటే అది సన్మానం అనిపించుకోదు. ఎంతో విలువైన జ్ఞాపికలను తయారు చేస్తూ, కొందరికి జీవనోపాధి కల్పిస్తున్నాడు నెల్లూరు మూలాపేటకు చెందిన రామకృష్ణ.



తీపిగుర్తులీ కప్పలు

చేతివృత్తి కళాకారుడైన రామకృష్ణ తమ కుటుంబ సభ్యులతో కలిసి కొన్ని సంవత్సరాలుగా జిల్లాలో వివిధ సంస్థలకు, విద్యాలయాలకు జ్ఞాపికలను తయారు చేసి అందిస్తున్నాడు. కుటుంబ పోషణకు జ్ఞాపికలను తయారు చేయడం ప్రారంభించిన రామకృష్ణ కొద్ది కాలంలోనే తనతో పాటు మరికొంత మందికి ఉపాధి కల్పిస్తున్నాడు. గతంలో మెమొంటోలు, షీల్డులు కావాలంటే తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు వెళ్లి కొనుగోలు చేయాల్సి వచ్చేది. ఆ శ్రమను తగ్గించి జ్ఞాపికలు, షీల్డుల కోసం ఇతర జిల్లాల నుంచి తన వద్దకే వచ్చేలా అద్భుత నైపుణ్యంతో మెమొంటోలను తయారు చేస్తూ పలువురి మన్ననలు పొందుతున్నాడు రామకృష్ణ. ఆర్డర్లను బట్టి మెమొంటోలకు కావలసిన ముడి

ఇంతకు మునుపు మెమొంటోలు, షీల్డులు కావాలంటే చెన్నై, బెంగుళూరు నగరాలకు పోవాల్సిందే. ఆ శ్రమను తగ్గించాడు నెల్లూరు మూలాపేట యువకుడు రామకృష్ణ. అద్భుత నైపుణ్యంతో ఇతను తయారు చేస్తున్న జ్ఞాపికలు పలువురి మన్ననలు పొందాయి.

పదార్థాలను తెచ్చుకొని వాటిని ఆయా సంస్థలు, నిర్వాహకుల అభిరుచికి అనుగుణంగా వారు కోరిన డిజైన్లను కంప్యూటర్‌లో డిజైన్ చేయించి ఆ ఆకృతికి తగ్గట్టుగా కొయ్యలను కట్ చేసి అందమైన జ్ఞాపికలను తీర్చిదిద్దుతున్నాడు. తంజావూరు చిత్రాలు ఈ జ్ఞాపికల్లో పొందుపరుస్తూ చూడగానే ఆకట్టుకునేలా పదికాలాల పాటు పదిల పరచుకొనేలా తన హస్త నైపుణ్యంతో తయారు చేస్తున్నాడు రామకృష్ణ. కొయ్యతో తయారు చేసే జ్ఞాపికలతో పాటు వెండితోనూ వీటిని తయారు చేయిస్తున్నారు. ఆయా వ్యక్తుల, సంస్థల కోరికపై వివిధ సైజుల్లో, డిజైన్లలో తయారు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నాడు. వంద రూపాయల నుంచి వెయ్యి రూపాయల వరకు సైజుల్ని బట్టి, డిజైన్లను, వర్క్‌ని బట్టి జ్ఞాపికలు ఇక్కడ లభ్యమవుతున్నాయి.



జ్ఞాపికల్లో ఎన్నోరకాలు

తమిళనాడు నుంచి కొన్ని సంవత్సరాల కిందట నెల్లూరు వలస వచ్చి జ్ఞాపికల తయారీనే వృత్తిగా చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం తమ వంటి వారికి చేయూతనందిస్తే జాతీయ స్థాయిలో మెమొంటోల తయారీలో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకొంటామని రామకృష్ణ చెబుతున్నాడు.

సరస్వతిపూజతో చదువుసంధ్యలు

విద్యాబుద్ధులను ఒసగే తల్లి జ్ఞాన సరస్వతి. నాలుగు వేదాలకు ప్రతీక బ్రహ్మ బ్రహ్మముఖంగా వుండే సరస్వతి దేవి స్వరాలు (శబ్దాలు) వర్ణాల (రాగాల)కు అధిదేవత. విద్యలకు అధిదేవత అయిన సరస్వతిని పూజించి నట్లయితే సరస్వతిదేవి కృపాకటాక్షాలు కలిగి విద్యాబుద్ధులు అబ్బుతాయి. విష్ణులు తొలగేందుకు విఘ్నేశ్వరుని పూజించినా విద్యకు, విజ్ఞానానికి మాత్రం మూలం సరస్వతి దేవే. విద్యా సంపదకు సరస్వతి, అందానికి పార్వతి

ఇహము - పరము

దేవి, ధనానికి లక్ష్మీదేవి అధిదేవతలు. త్రిమాతల్లో ఒకరైన జ్ఞాన సరస్వతిని పూజ చేసినట్లయితే విద్యార్థులకు చక్కని విద్య, సద్బుద్ధి కలిగి మంచి విద్యావంతులుగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోగలుగుతారు. సరస్వతి మాత సప్తమి మూలా నక్షత్రం నందు జన్మించింది కాబట్టి ఆ నక్షత్రాల కాలంలో సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు చేస్తుంటారు. ముఖ్యంగా గురువారం నాడు మూలాపేట శివాలయంలోని జ్ఞానసరస్వతి దేవికి ప్రత్యేక పల్లకిసేవ, పూజలు చేస్తుంటారు. శ్వేతాంబరయైనట్టి సరస్వతిదేవిని భక్తి శ్రద్ధలతో పూజించినట్లయితే దేవి కరుణా కటాక్షాలతో మంచి విజ్ఞానం, మేధస్సు, తెలివితేటలు లభిస్తాయని ప్రతీతి. తెల్లని వస్త్రాలతో హంసవాహనంపై కొలువై వున్న జ్ఞాన సరస్వతిదేవికి తెల్లని పూలు, పసుపు రంగు పూలన్నా ప్రీతికరం.

సరస్వతి నమస్తుభ్యం వరదే కామరూపిణి
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మేసదాఃా



అంటూ తెల్లని పూలు, పసుపు పూలు, పసుపు కుంకుమలతో సరస్వతి మాతను కొలిచిన వారికి పేరు ప్రఖ్యాతులు కలగడంతో పాటు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు. శారదాదేవి కృపాకటాక్షాల కోసం ప్రతి ఒక్కరూ సరస్వతి దేవిని పూజిస్తారు.

తొరవ 14వ పేజీలో

ఏదేశమేగినా
ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని
'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల
సాంప్రదాయం



జిమీ్కరైతు
పాఠకులకు
ప్రత్యేక కానుక
NIPPO Radium Torch

డెబ్బయ్ ఎనిమిదేళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో కొంగ్రొత్త కానుకగా నిప్పో రేడియం టార్చ్‌లైట్ అందిస్తున్నాము. 1-1-2007 నుండి 31-3-2007 మధ్య సంవత్సర చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

సంవత్సర చందా రూ.200

జమీన్‌రైతు, వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001.

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక

సిటీ కేబుల్ సూపర్ తంబోల

జిమీ్కరైతు
జమీన్‌రైతు, సిటీ కేబుల్
(ఎసిఎన్‌టివి ఛానల్)
సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు సూపర్ తంబోల గేమ్ ప్రసారమౌతుంది!



పుల్ హౌస్‌కు బహుమతి
కలర్ టివి
మూడు 'రో'లకు మూడు
సెల్‌ఫోన్‌లు



ఈ గేమ్‌లో పాల్గొనడం చాలా సులభం. జమీన్‌రైతు వారపత్రికతో పాటుగా లభించే గేమ్ కూపన్ సేకరించండి. ప్రతి టిక్కెట్‌పైన సీరియల్ నంబరు, గేమ్ ఆడవలసిన తేది వుంటాయి. టివి ఛానల్‌లో యాంకర్ ప్రకటించే నంబర్లను మీ దగ్గరున్న టిక్కెట్‌లోని నంబర్లతో పోల్చుకోవాలి. ఆమె చెప్పిన నంబరు మీ టిక్కెట్‌లో వుంటే - పేనాతో గుర్తు పెట్టండి! ఇట్లా గుర్తు పెట్టిన నంబర్లు ఒక వరుసకు సరిపోతే - ఒక 'రో' పూర్తి అయినట్లు లెక్క; మొత్తం మూడు వరుసలలోని నంబర్లకు సరిపోతే, ఫుల్ హౌస్ గెల్చుకున్నట్లు లెక్క. 'రో లేదా ఫుల్ హౌస్ పూర్తి కాగానే 2332399 నంబరుకు ఫోన్ చేసి, మీ టిక్కెట్ నంబరు చెప్పాలి. ఎవరు ముందుగా ఫోన్ చేస్తే వారికే బహుమతి. 'రో లేదా ఫుల్ హౌస్ పూర్తికాక మునుపే ఫోన్ చేస్తే - కంప్యూటర్‌లో ఆ విషయం తెలిసిపోతుంది. తప్పుడు సమాచారం ఇచ్చిన టిక్కెట్లు బహుమతికి అనర్హమౌతాయి. అందువల్ల ఆ పొరపాటు చేయవద్దు. తతిమా వివరాలు టిక్కెట్ వెనుకవైపు వున్నాయి.

జమీన్‌రైతు వార పత్రికలో మాత్రమే టిక్కెట్లు లభిస్తాయి.

ఆధ్యాత్మికవనంలో



నెల్లూరు పెన్నానది ఒడ్డున రోటరీ క్లబ్ నిర్మించిన అత్యాధునిక శ్మశాన వాటిక.

ఇటీవల వరకు నెల్లూరు పెన్నా తీరంలో గతించిన వారి దహనక్రియలు, కర్మకతువులు నిర్వహించడం ఎంతో కష్టంగా వుండేది. బోడిగాడి తోటలోని హిందూ శ్మశానవాటిక పరిసర ప్రాంతాలన్నీ చెత్తాచెదారంతో నిండి వుండేవి. ఆ గలీజులోనే దహనక్రియలు, ఖననాలు పూర్తి చేయాల్సి వచ్చేంది. పెన్నమ్మ గర్భంలోనూ దహనక్రియ కూడా కష్టంగా వుండేది. ఈ దశలో పెన్నానది ఒడ్డున రోటరీక్లబ్ ఆధ్వర్యంలో నిర్మించిన ఆధునిక శ్మశాన వాటిక అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారిందనాలి. దాతల విరాళాలతో రోటరీక్లబ్ నిర్మిం చిన ఈ ఆధునిక శ్మశాన వాటికకు సుమారు 80 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. శ్మశాన వాటికకు వస్తున్న ప్రజల ఇబ్బందులను దృష్టిలో వుంచుకుని అన్ని వసతులతో కూడిన శ్మశాన వాటికను నిర్మించాలని రోటరీక్లబ్ నిర్వాహకులు సంకల్పించారు. దీంతో 2002 సంవత్సరంలో శ్మశాన వాటిక నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి 2005 సంవత్సరం జూన్ నెలలో ప్రారంభించారు. ఆధునిక వసతులతో నిర్మించిన ఈ శ్మశాన వాటికకు స్థలం సమస్య ఎదురయ్యింది. పెన్నానదిలో 2 ఎకరాల స్థలం తీసుకుని 30 అడుగుల ఎత్తు వరకు మట్టితో నింపి చుట్టూ రాతితో రివిట్‌మెంటు చేశారు. వరదలను సైతం తట్టుకునే విధంగా శ్మశాన వాటిక నిర్మాణం జరిగింది.

ఈ శ్మశాన వాటికలో ఒకేసారి ఎనిమిది భౌతిక కాయాలను దహనం చేసేందుకు వీలుగా ఉక్కుతో ప్లాట్ ఫారాలు నిర్మించారు. భౌతిక కాయం పూర్తిగా కాలిన తర్వాత బూడిదను పెన్నలో కలిపే వెసలుబాటుంది. రాత్రిపూట కూడా దహన సంస్కారాలు చేసుకునే వీలుగా ఫ్లడ్ లైట్లు కూడా ఏర్పాటు చేశారు. భౌతికకాయంతో పాటు వచ్చిన వారు సుమారు 250 మంది కూర్చొనే విధంగా గ్యాలరీ, కర్మకతువులు నిర్వహించుకోవడం కోసం ఒక మండపం, అస్థికలు భద్రపరచుకునే గది, పిండ ప్రదానం,క్షురశాల, శవాలను భద్రపరిచే మార్చురి, సెక్యూరిటీ ఆఫీస్, బోర్‌వెల్, వాటర్ హెడ్ ట్యాంకు, రిఫ్రిజిరేటర్ బాక్స్, ఇంటర్నల్ రోడ్లు, మంచి పూలమొక్కలతో కూడిన గార్డెన్ తదితర వసతులు ఇక్కడ ఏర్పాటు చేశారు.



రోడ్డు వేయండి

రోటరీ శ్మశాన వాటికలో ప్రభుత్వ పరంగా శానిటేషన్, శ్మశానానికి వచ్చే దారిలోని గ్రావెల్ రోడ్డును సిమెంటు రోడ్డుగా మార్చి నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలి. దహన సంస్కారాలు నిర్వహించుకొనేందుకు ఇక్కడకు వచ్చే అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో వుంచుకొని నామమాత్రపు ఛార్జీలను వసూలు చేస్తున్నాం. శ్మశాన వాటికకు వచ్చామనే విధంగా కాకుండా ఆహ్లాదకరమైన వాతా వరణంలో వున్నామని ప్రజల్లో అభిప్రాయం కలిగే విధంగా ఇక్కడ ఏర్పాట్లు చేశాం.


– సి.వి.నరసారెడ్డి, ఛైర్మన్, రోటరీ పూండ్ల వెంకురెడ్డి కైలాసభూమి, నెల్లూరు

పేరలోకయోగం

వున్నాయి. భౌతిక కాయం దహనం చేయ డానికి ఇక్కడకు వచ్చిన వారు శ్మశాన వాటికకు వచ్చామని కాకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో వున్నామనే అభిప్రాయం కలిగే విధంగా ఇక్కడ ఏర్పాట్లు చేశారు. దహన సంస్కారాలు జరిగే సమయంలో ఆధ్యాత్మిక చింతన కోసం ఘంటసాల భగవద్గీత పీనులవిందుగా వినిపిస్తుంటుంది.

ఒక శవం దహన సంస్కారాల కోసం 9వందల రూపాయలు చెల్లించాల్సి వుంటుంది. అవసరమైన కట్టెలు, కిరోసిన్ తదితర ఏర్పాట్లు నిర్వాహకులే సమకూరుస్తారు. శవాలను భద్రపరచుకోవాలనుకునేవారు 24 గంటలకు 800 రూపాయల చొప్పున ఛార్జీలు చెల్లించాలి. ఈ శ్మశాన వాటికలో భౌతికకాయాలను దహనం చేసేందుకు నలుగురు కాటికాపరులు, ఒక మేనేజర్, ఒక గుమస్తా, ఒక వాచ్‌మెన్ విధులు నిర్వహిస్తున్నారు. ఈ శ్మశాన వాటికకు పెద్ద మొత్తం విరాళంగా ఇచ్చి నందువల్ల పూండ్ల వెంకురెడ్డి రోటరీ కైలాస్‌భూమిగా నిర్వాహకులు పేరు పెట్టారు. ఇంకా మిగిలిపోయిన ఇంటర్నల్ రోడ్డును సిమెంటు రోడ్డు నిర్మించాలనే ప్రయత్నంలో నిర్వాహకులు వున్నారు. మహానగరాలలో మాదిరిగా విద్యుత్ దహన వాటిక ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇటువంటి మంచి ప్రాజెక్టు నిర్మించి ప్రజలకు అంకితం చేయడం అభినందనీయం.

నారాయణ
సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
(నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ అనుబంధం)
చింతారెడ్డిపాళెం, నెల్లూరు. ఫోన్ : 2317963, 64, 68.



సింహపురి ఆరోగ్య సంరక్షణి
ఉత్తేజ భరిత జీవనానికి సంజీవని...

నెల్లూరు, ప్రకాశం, రాయలసీమ, కోస్తా జిల్లాల ప్రజలకు అత్యంత ఆధునిక వైద్య సేవలు అందిస్తూ, సింహపురికే గర్వకారణంగా నిలిచి ప్రజలచే ఒక విశిష్ట వైద్యాలయంగా మన్ననలందుకుంటున్న నారాయణ హాస్పిటల్ వైద్య సేవలలో మరో ముందడుగు.

పూర్తిస్థాయి సూపర్‌స్పెషలిస్టు వైద్య సౌకర్యాలతో ఓ మెట్రో హాలిటన్ నగరాలకు తీసిపోని విధంగా ఆధునిక ప్రమాణాలతో వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రపంచస్థాయిలో పేరుగాంచిన మరియు లో-ఐ.పి. ఉన్నవారికి సైతం ఐ.పి. పెంచి యాంజియోగ్రామ్ చేయగల అడ్వాన్స్‌డ్ "క్యాథ్‌లాబ్" సర్వీసు సేవలు ప్రారంభం.

అంతేకాక నెల్లూరు జిల్లాలో మొట్టమొదటి సారిగా నిష్ణాతులైన ఇంటెన్సివిస్టుల ద్వారా నూతన సాంకేతిక పరికరాలతో ఆధునీకరించిన ఇంటెన్సివ్‌కేర్ యూనిట్ ప్రారంభించి, నెల్లూరు జిల్లా వైద్యరంగంలో విశిష్ట వైద్య సేవలకు శ్రీకారం చుట్టింది నారాయణ హాస్పిటల్.

క్యాథ్‌లాబ్

19-02-2007 న



శ్రీమతి పనబాక లక్ష్మిగారిచే
కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి
ప్రారంభించబడినది

ఇట్లు
యాజమాన్యం మరియు సిబ్బంది

డా॥ B.S. మూర్తి, M.S., M.Ch., కార్డియోథొరాసిక్ సర్జన్
డా॥ B. ఫణికృష్ణ, M.D., D.M., కార్డియాలజిస్ట్

మా ఇతర సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు
- న్యూరాలజి
- న్యూరోసర్జరీ
- నెఫ్రాలజి
- యూరాలజి
- రుమటాలజి

9

“ఏవిటి ఇంకా తాడిలా ఇక్కడే నిల్చున్నావా? చెప్పింది వినిపించలేదా?” సివంగిలా అరిచింది సుమిత్ర. కంగారుగా కిచెన్‌కేసి నడిచింది కావేరి. అప్పుడు కాఫీ ట్రేతో వస్తున్నాడు భీముడు. సుమిత్ర కళ్లు చిట్లించింది. అదేం గమనించకుండా, ట్రేతో సహా కావేరి దగ్గరికొచ్చాడు భీముడు.

“అమ్మా కావేరమ్మా! తీసుకో!” అన్నాడు. ట్రే ముందుకు పెట్టి ట్రే అందుకోబోయిన కావేరిని వారించి – నీ కప్పు తీసుకోమ్మా... వాళ్లందరికీ నేనిస్తాను అన్నాడు. కావేరి భయంగా సుమిత్ర కేసి చూసింది. “ఊ! ట్రే తీసుకుని మహా వాళ్లకిచ్చిరా. తర్వాత మనం తాగొచ్చు!” అంది గద్దించినట్లు.

“ఇవాల్టికి చిట్టితల్లినొదిలెయ్యండమ్మా! ఈ పనులు చేయ డానికి నేనున్నానుగా” ఓ కప్పు తనే బలవంతంగా కావేరికందిస్తూ అన్నాడు భీముడు. ఒళ్లుమండిపోయింది సుమిత్రకి. ఇవాళొ దిలెయ్యాలా! మేమేందో దీన్ని కట్టి పడేసినట్టు! అంది వ్యంగ్యంగా. “అది కాదమ్మా! దుక్కలా నేను, ఇంటి నిండా దాసదాసీలూ వున్నా మీ పిల్లల సేవలు మాత్రం చిట్టితల్లి చేత చేయిస్తున్నారు. కనీసం ఇవాళైనా ఆమెకేం పనులు చెప్పకండమ్మా!”

ఏవిటో ఇవాళ ప్రత్యేకత? మరింత వ్యంగ్యంగా అంది సుమిత్ర. భీముడు ఆమెకేసి చురుగ్గా ఓసారి చూసి... అన్నట్టు మీకు తెలియదు కదూ... అవున్లెండి ఇంత చిన్న విషయం మీకెలా గుర్తుంటుంది? ఇవాళ మా కావేరమ్మ పుట్టినరోజు. పదహారవ పుట్టినరోజు!” అన్నాడు పట్టీపట్టనట్టు. ఝల్లి పడింది సుమిత్ర. అయినా తన తడబాటు కనిపించ నీయకుండా – “ఓ యువరాణి పుట్టినరోజా! గుర్తులేదు, అయినా మాకు గుర్తు లేకపోతేనేం... నౌకర్లకీ చాకర్లకీ గుర్తుంటుంది కదా? మంచి పార్టీ ఇవ్వండి!” అంది హేళనగా.

“ఆ పార్టీలు, మధురానుభూతులు ఆ తల్లి ఎనిమిదేళ్లకే అంతమై పోయాయమ్మా! దాసదాసీల చేత సేవలు చేయించుకుంటూ, రాజభోగాలు అనుభవించాల్సిన పిచ్చితల్లి తనే ఓ దాసి అయి ఊడిగం చేస్తోంది. ఇంక తనకి పుట్టిన రోజులేంటి, పార్టీలేంటి” కళ్లు ఒత్తుకుంటూ అన్నాడు భీముడు. అతని మాటలు చెంప మీద చెళ్లున కొట్టినట్టనిపించింది సుమిత్రకి. “ఏవిటి ఈవిడ గారి చేత ఊడిగం చేయించుకుంటున్నామా? అంటే... మేం దాసదాసీలుగా మారి ఈవిడకి ఊడిగం చెయ్యాలని నీ వుద్దేశమా?” అంది కొట్టినట్టు.

“చేస్తే మాత్రం తప్పేం వుందీ!” అంటూ వచ్చాడు శశాంక్. అతన్ని చూసి కాస్త జంకినా, మళ్లీ ధైర్యం తెచ్చుకుని – “ఏవిట్రా! పిచ్చిపిచ్చిగా వాగుతున్నావ్! దీనికి మేం ఊడిగం చెయ్యాలా. అంత ప్రేమాభిమానులుంటే అంగరంగ వైభవంగా పుట్టినరోజు పార్టీలూ, గిట్టినరోజు పార్టీలు మీరే చెయ్యండి. ఆవిడ కాళ్లు ఒత్తండి. అంతే గానీ ఆవిడకి ఊడిగం చెయ్యాల్సిన అవసరం మాకేం లేదు” అంది కయ్యానికి కాలు దువ్వుతున్నట్టు.


“నిజమే ఆ అవసరం మీకెందుకుంటుంది. మీ అవసరాలు, మీ ప్లాన్లూ వేరే వుంటాయి. ఆ..! పార్టీల సంగతెందుగ్గానీ ఇవాళ కావేరి పుట్టినరోజు. కొత్త బట్టలేమైనా కొన్నారా?” అన్నాడు శశాంక్. ఆవిడ మాకేమైనా చెప్పిందా? మీ అందరికీ చెప్పిందిగా ఆ బట్టలూ మీరే కొనండి! నిర్లక్ష్యంగా అంది సుమిత్ర. ఒద్దు పిన్నీ! నాకు కొత్త బట్టలున్నాయి. పొద్దున్నే తలారా స్నానం చేశాను. ఓసారి గుళ్లోకెళ్లొస్తే చాలు! అంది కావేరి. ఇప్పుడు పనివేళా గుళ్లూ గోపురాలూ ఏం తిరగక్కర్లేదు. వెళ్తే సాయంత్రం వెళ్లు. అది కాదు పిన్నీ... ఇవాళ... ఇవాళ నువ్వు పుట్టిన పర్వదినమే! అయితే ఏవిటి. నువ్వేమైనా మహాత్మాగాంధీవా, జవహర్‌లాల్ నెహ్రూవా? పుట్టిన రోజులూ, గిట్టిన రోజులూ ఘనంగా జరుపుకోవడానికి!

అత్తయ్యా! అరిచాడు శశాంక్. క్షణం కంగారుపడింది సుమిత్ర. ఇందాకన్నుండా అన్నావు. పుట్టిన రోజు, గిట్టిన రోజు అని. నోరు జారావని ఊరుకున్నాను. ఇప్పుడు మళ్లీ అన్నావు. అసలు గిట్టినరోజంటే నీకు తెలుసా? ఆవేశంగా అన్నాడు శశాంక్. అవునయ్యా! అంటాను. తెలిసే అన్నాను. ఏం చేస్తావు? తలతీసి మొలే స్తావా? రెచ్చిపోయింది సుమిత్ర.

అయితే పుట్టిన రోజు మా కావేరి చేసుకుంటుంది. గిట్టిన రోజు మీ పిల్లలకి ఘనంగా చెయ్యి! అంతకన్నా రెచ్చిపోయాడు శశాంక్. అతన్ని వారించాలని ప్రయత్నించిన కావేరి, భీముడు లాంటి వారంతా చిత్తుగా ఓడిపోయారు. ఈ గొడవంతా విన్న జనార్థన్... ఏంటి గోల? అంటూ వచ్చాడు. జమీందారు లెవల్లో నైట్‌గౌన్ రోప్ ముడివేసుకుంటూ. ఏం లేదు డేడీ. ఇవాళ ఈ మహారాణి బర్త్‌డే అట. ఆ హీరో వచ్చి పెద్ద పార్టీ ఇస్తారా, చస్తారా అంటూ మమ్మీని దబాయిస్తున్నాడు! హిప్పీ వేషధారణలో వుండి ఓ మూలగా నిల్చుని వేడుక చూస్తున్న మహేష్ సాగదీస్తూ చెప్పాడు.

అవును! ఆవిడే ఈ ఇంటికి మహారాణి. ఈ వంశధారకి, ఆస్తిపాస్తులకూ వారసురాలు. ఈ ఇంట్లో బతికే ప్రతి ప్రాణికీ యజమానురాలు. ఈ మాట ఎవరైనా కాదనగలరా? సవాల్ చేస్తున్నట్టు అన్నాడు శశాంక్. ఏవిట్రా నోటికొచ్చినట్లు పేల్తున్నావు. కొంపలో వుండాలని లేదా? అన్నాడు జనార్ధన్. పెద్దగా నవ్వాడు శశాంక్. అది తేల్చుకోవాల్సింది నువ్వు... అన్నాడు వ్యంగ్యంగా. జనార్ధన్ ఆవేశం కట్టలు తెంచుకొంది. “ఎంత మాటన్నావురా? చెట్టంత మేనమామని పట్టుకుని నోటికొచ్చినట్లు మాట్లాడతావా? ఇంక లాభం లేదు. నిన్ను పంపెయ్యాల్సిందే! నా ఇంట్లో ఇంక ఒక్క క్షణం వుండడానికి వీల్లేదు” అన్నాడు ఊగిపోతూ. అలాగే... నీ ఇంట్లో అసలు అడుగే పెట్టను. గుక్కెడు నీళ్లు కూడా తాగను చిద్విలాసంగా నవ్వాడు శశాంక్.

అయితే పో..! నేనెందుకు పోతాను? ఇప్పుడేగా పోతానన్నావు? పోతానన్లేదు... నీ ఇంటికి రానన్నాను. నీ ఇంట్లో మంచి



నీళ్లు సైతం తాగనన్నాను. కాని ఈ ఇల్లు నీది కాదే. మా పెద్ద మామయ్యది. మా కావేరిది. నన్నిక్కడ్నుంచి పంపాలంటే పోయిన మామయ్య వాళ్లు తిరిగి రావాలి. వాళ్లు వచ్చినా నన్ను పంపరు! నిర్లక్ష్యంగా అన్నాడు శశాంక్. బిగుసుకు పోయాడు జనార్ధన్. మూర్ఛ వచ్చినంత పనయింది సుమిత్రకి. శశాంక్‌కి ఎదురు చెప్పే ధైర్యం లేని మహేష్ చల్లగా అక్కడ్నుంచి జారుకున్నాడు.

తేరుకున్న జనార్ధన్‌కి పిచ్చి ఆవేశం వచ్చింది. ఆ ఆవేశం వివేకాన్ని అణిచివేసింది. “రాస్కెల్! నోటికెంతొస్తే అంత మాట్లాడ్తమేనా? పోనీలే, దిక్కు లేనివాడు అని ఇంట్లో వుంచుకుని, కోరిందిచ్చి, చదువు చెప్పిస్తుంటే... నన్నే పూచికపుల్ల కింద పడేస్తావా? నిస్సిక్షణంలోనే మెడ పట్టుకుని గెంటేస్తే నీకు దిక్కెవర్రా? అన్నాడు మీదమీదికెళ్తూ.

గెంటలేవు? నవ్వాడు శశాంక్. ఏవిటీ ఇంకా నీ మీద నాకు ప్రేమ వుందనుకుంటున్నావా? “ఇంకా అంటావేమిటి? ఒకప్పుడేడ్చిందా నా మీద నీకు ప్రేమ? నేను, భీముడు తాత మీ కళ్లలో నలుసుల్లా వున్నామని మాకు, మీకు కూడా తెలుసు. అందర్నీ పంపేసినట్టే మమ్మల్నీ పంపెయ్యాలని ప్రయత్నించారు. కానీ... పాపం కుదరలేదు. ఎందుకంటే మామయ్య విల్లొకటి పెద్ద భూతంలా సీకట్నుగా వుందిగా” మళ్లీ నవ్వాడు శశాంక్.

జనార్ధన్ నిప్పులు తొక్కిన కోతి అయ్యాడు. గబాల్న శశాంక్

జరిగిన కథ

పార్టీకి వెళ్లి వస్తున్న ప్రకాశరావు కారుకు యాక్సిడెంట్ అయ్యి ఆయన భార్య లలిత అక్కడికక్కడే చనిపోతుంది. చావుబ్రతుకుల మధ్య ఆస్పత్రిలో చేరిన ప్రకాశరావు లాయర్‌ను పిలిచి విల్లు వ్రాయిస్తాడు. కావేరి మేజరయ్యే వరకు ఆస్తికి గార్డియన్‌గా వ్యవహరించమని తమ్ముడు జనార్ధన్‌ను కోరి కన్నుమూస్తాడు.

ఇక చదవండి...

కాలరు పట్టుకుని... ఏవిట్రా మామయ్య విల్లు అడ్డొచ్చి నిన్ను మేపుతున్నానా? విశ్వాసఘాతకుడా! ఎంత మాటన్నావురా? అసలు నిన్ను కాదురా అనాల్సింది ఆ చచ్చినవాడిననాలి. ఓ మూల కూతుర్ని నా చేతుల్లో పెడుతూనే నా మీద నిబంధనలు ఏర్పరిచాడు. మిమ్మల్నందర్నీ నా మీద ఉసిగొలిపి మరీ చచ్చాడు. ఇన్ని తెలిసినా ఈ కావేరిని నెత్తిన పెట్టుకుని చూస్తున్నాను. దాని మీద ఈగ వాలకుండా, అపురూపంగా చూసుకుంటున్నాను. అయినా నోటికొచ్చినట్టు పేలుతున్నావు. ఇది నేను క్షమించను. అసలు తోడబుట్టిన వాడే పోయాక వాడి కూతుర్ని గురించిన జంజాటం నాకెందుకు?

మామయ్య కూతుర్ని గురించి కాదు నీ బాధ. ఆ కూతురి తాలూకు ఆస్తిని గురించి! అతని మాట పూర్తి కాకుండానే అన్నాడు శశాంక్. అంటే ఆస్తి కోసమే దీన్ని చూస్తున్నానంటావా? అనుమానమా? ఇంత ఆస్తి వున్నా కావేరిని పనిపిల్లలాగే చూస్తున్నారు. మీక్కావలసింది డబ్బు. దానికోసం ఎన్ని దారుణాలైనా చేస్తారు. అంతెందుకు మామయ్య ముందుచూపుతో తెలివిగా విల్లు రాయకపోతే కావేరిని మట్టుపెట్టి మరీ ఆస్తిపాస్తులని స్వంతం చేసుకునేవారు! కసిగా అన్నాడు శశాంక్ కాలర్ విదిలించుకుంటూ.

జనార్ధన్ కళ్లు ఎర్రబడ్డాయి. కండరాలు ఆవేశంతో బిగుసుకున్నాయి. దూకుడుగా వెళ్లి శశాంక్‌ని కొట్టడానికి చెయ్యెత్తాడు. అంతే... శశాంక్ చేతిలో అతని చెయ్యి బిగుసుకు పోయింది. కళ్లు నిప్పులు చెరిగాయి. “ఆగు! నీ ఇష్టం వచ్చినట్టు దండించడానికి నేను ఆనాటి పసివాడ్ని కాదు. పద్దెనిమేళ్ల యువకుడ్ని. కండబలం,

రావినూతల సువర్నా కన్నన్

గుండెబలం పుష్కలంగా వున్నవాడ్ని. ఇంత వయసొచ్చి, మేనల్లుడి చేత తన్నులు తిన్నాడన్న అపఖ్యాతి తెచ్చుకోకు! ఎత్తిన నీ చేతిని వంచడమే కాదు. నీకన్నా విసురుగా నేనూ ఎత్తగలను చెయ్యి” అన్నాడు ఆవేశంగా. “శశీ!” ఖంగుమంది భార్గవ్ గొంతు. ఆ సమయంలో భార్గవ్‌ని చూసిన జనార్ధన్ సిగ్గుపడి పోయాడు.

ఏవిటీ తొందరపాటు? నువ్వు మాట్లాడేదెవరితో తెలుసా? తండ్రిలాంటి మేనమామతో. ఆయన మీదే చెయ్యెత్తడానికి నీకెంత ధైర్యం? అన్నాడు భార్గవ్ కఠినంగా.

“అది కాదంకుల్! ఇవాళ కావేరి బర్త్‌డే. యువరాణిలా బతికిన చిన్నతనం గుర్తుకు తెచ్చుకుంటూ తన గదిలో వుండిపోయింది కాస్సేపు. దానికే వీళ్లంతా కలిసి దుమ్మెత్తి పోస్తున్నారు. మహారాణి, యువరాణి అంటూ హేళనగా మాట్లాడుతున్నారు. మీరు చెప్పండి. కావేరి నిజంగా ఈ ఇంటికి మహారాణి కాదా! అసలు తను ఎలా పెరిగిందంకుల్? తన బర్త్‌డే పార్టీ మామయ్య ఎంత గ్రాండ్‌గా చేసేవాడు. మామయ్య పోయాక ఇన్నేళ్లుగా ఒక్క ఏడైనా తన పుట్టిన రోజుని గుర్తు పెట్టుకున్నారా? ఇప్పుడు మేం గుర్తు చేస్తే పుట్టిన రోజు, గిట్టిన రోజు అంటూ శపిస్తున్నారు” శశాంక్‌కి దుఃఖం వచ్చేస్తోంది.

“చూశారా భార్గవ్! జాము పొద్దెక్కినా, పిల్ల లేవలేదేమిటా అని కంగారుపడి నేను పిలిస్తే వీళ్లు లేనిపోని అర్థాలు తీసి నానామాటలూ అంటున్నారు. ఒకవేళ దాన్ని నేనేమైనా మందలించానే అనుకోండి. కన్నతల్లిలా చూసుకుంటున్న నాకా మాత్రం అధికారం లేదా? వాళ్లమ్మ వుంటే మాత్రం ఏ చిన్నమాటా అనదా?” అంది సుమిత్ర రాని కన్నీళ్లు ఒత్తుకుంటూ.

(సశేషం)

ఇదో హాం ఫట్ పోస్టాఫీసు

ఎవరైనా పోస్టాఫీసుల్లో నగదు భద్రంగా వుంటుందనుకొంటారు. కాని ఒంగ్ పోస్టాఫీసులో మాత్రం కక్ష ముందే \దమ్ములు గల్లంతవుతున్నాయి. ఇదేమని ప్రశ్నించిన బాధితులను పోస్టుమాస్టర్ ఏకంగా ఇంటర్‌పోల్ పోలీసులకు రిపోర్టు చేసుకోమని చెప్పడం పోస్టల్ వుద్యోగుల నిర్లక్ష్యాన్ని చాటి చెబుతుంది. ఒంగోలుకెడ్డిపాళెం ఖాజా నగర్‌కు చెందిన షేక్ అల్లాబక్షు దుబాయిలో పనిచేస్తున్నాడు. కుటుంబ సభ్యులకు గత సోమవారం 871 సౌదీ రియాళ్లను వెస్టర్న్ యూనియన్ మనీ ట్రాన్స్‌ఫర్ ద్వారా పంపారు. సీక్రెట్ నెంబరును ఫోన్‌లో కుమారుడికి చెప్పాడు. అల్లాబక్షు కుమారుడు ఈ నెంబరును పోస్టుమాస్టర్‌కు చెప్పి దమ్మును డ్రా చేసి ఇవ్వాలని కోరాడు. అక్కడే అసలు చిక్కొచ్చింది. సీక్రెట్ నెంబరు తెలుసుకున్న పోస్టుమాస్టర్ 10,300 రూపాయలు బదలీ అయ్యాయని, గుర్తింపుకార్డు చూపాలన్నారు. గుర్తింపుకార్డు తెచ్చేలోగా కంప్యూటరులో వున్న పేజీ కాస్త మాయమైంది. అప్పటివరకు దమ్ములు స్వాయత్తం పోస్టుమాస్టర్ పేజీ కనపడడం లేదనడంతో దిక్కుతోచక దుబాయ్‌లో వున్న అల్లాబక్షుకు విషయం చెప్పారు. దుబాయ్‌లో దమ్ములు పంపిన ఆఫీసులో కనుక్కొంటే మాత్రం దమ్ములు డ్రా అయ్యాయని రశీదు చూపారు. దీంతో అల్లాబక్షు కుటుంబ సభ్యులు, పోస్టల్ ఎస్పీ, పోస్టుమాస్టర్‌ను దీవాట్లు పెట్టడంతో కిక్కురుమనకుండా పదివేలు అప్పగించారు. గతంలోనూ దుబాయ్‌కు చెందిన చంద్రశేఖర్ పంపిన దమ్ములు శాంతినగర్‌కు చెందిన మున్నారు పచ్చిన 15వేల రూపాయలు బుచ్చి పోస్టాఫీసులో గల్లంతయ్యాయి. పోస్టల్ శాఖలో ఇటీవల కుంభకోణాలు మామూలయ్యాయి. పోస్టల్ ఎస్పీ లేకపోవడంతో ఈ శాఖ ఎవడికి పుట్టిన బిడ్డవురా అని ఎక్కి ఎక్కి ఏడ్చే పరిస్థితి జిల్లాలో వుంది.



నెల్లూరు జిల్లా వెలమ సంఘం ఏర్పాటు చేసిన ఉచిత హోమియో వైద్య శిబిరంలో మాట్లాడుతున్న డాక్టర్ మదనమోహన్‌రావు. వేదికపై పురాతీ శ్రీనివాసులు, మోపూరు వేణుగోపాలయ్య తదితరులు

బోగోలు భూముల గోల

బోగోలు మండలంలో ఇటీవల కాలంలో భూ కబ్జాలు పెరిగిపోయాయి. ప్రభుత్వ భూములను, పేద రైతుల భూములను దొరికింది దొరికినట్లుగా కబ్జా చేసేస్తున్నారు. ఇఫ్కో ఫ్యాక్టరీ కోసం గతంలో ప్రభుత్వం సేకరించిన భూమిలో ఏదో ఒక ఆర్థిక మండలి ఏర్పాటు అవుతుందన్న ఆలోచనతో కొందరు పారిశ్రామికవేత్తలు బోగోలు మండలం చుట్టుప్రక్కల ప్రాంతాల్లోని భూములు కొనుగోలు చేస్తున్నారు. వీరిని చూసి భూ కబ్జాదారులు చెలరేగి పోతున్నారు. ఒకే భూమికి రెండు మూడు పట్టాలు కూడా ఇచ్చిన ఘనత బోగోలు రెవెన్యూ శాఖకే దక్కిందనాలి. రెవెన్యూ అధికారులు, వ్యాపారుల పుణ్యమా అని సొంతదారులు మాత్రం కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు.

ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

శాసనమండలి ఎన్నికల్లో బందోబస్తు,ఏర్పాట్లు తదితర అంశాలపై సిఐ, డిఎస్పీలతో ఎస్పీ లక్ష్మీరెడ్డి సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లఘించే వారిపై కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలన్నారు. వేసవి రాగున్న దృష్ట్యా దొంగతనాలను అరికట్టేందుకు ప్రజల భాగస్వామ్యంతో రాత్రి గస్తీని ఏర్పాటు చేయాలన్నారు.

కోత -వాత

ట్రాన్స్‌కో అధికారులు ఇష్టానుసారంగా విద్యుత్ కోత విధిస్తుండడంతో ప్రజలు అల్లాడి పోతున్నారు. నెల్లూరు, గూడూరు, కావలి, వెంకటగిరిలో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4.30 నుంచి 5.30 గంటల వరకు రెండు విడతలుగా కోత విధించాలి. అయితే ఎక్కడా నిర్ణీత సమయాల్లో విద్యుత్ కోత అమలు కావడం లేదు. ఉదయం పూట సమయం పాటిస్తున్నా సాయంత్రం వేళల్లో మాత్రం ఇష్టానుసారంగా కోత అమలు చేస్తున్నారు. బుచ్చి మండల పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ కోత పరిస్థితి మరీ అధ్వాన్నంగా వుంది. అధికారులు నిర్ణీత సమయాల్లో విద్యుత్ కోత అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పొగాకు కాదు - పగఅకు

జిల్లాలో పొగాకు వండించే రైతులు అన్ని విధాలుగా సమస్యలను ఎదుర్కొంటున్నారు. రెండు మూడేళ్ల క్రితం వరకు లాభాలనార్జించిన పొగాకు రైతులు నేడు నష్టాలను చవిచూస్తున్నారు. గత ఏడాది పొగాకు బోర్డు ఇచ్చిన పిలుపుతో సాధారణ సీజన్‌కంటే ముందుగా పంటను సాగు చేసిన చాలామంది రైతులు నష్టపోయారు. ప్రయోగాత్మకంగా నిర్వహించిన ముందస్తు సాగు పొగాకు రైతులను నష్టాల పాలు చేసింది. మొక్కల్లో ముందుగానే పూత వచ్చేస్తుండడంతో పొగాకు రైతులు కుంగిపోతున్నారు. ఇప్పటి వరకు పొగాకు రైతులకు రుణాలు ఇచ్చేందుకు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ వచ్చిన బ్యాంకర్లు సైతం తటపటాయించే పరిస్థితులు నెలకొన్నాయి. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో అసలే గిట్టుబాటు ధర లభించక అల్లాడుతున్న పొగాకు రైతులు మొక్కలకు పూత రావడంతో కలవర పడుతున్నారు. ఈ దశలో రైతులను చైతన్య పరిచేందుకు వ్యవసాయాధికారులు తగిన శ్రద్ధ చూపడం లేదు. మరోవైపు వివిధ కంపెనీలు పొగాకు వేలంలో సిండికేట్లుగా మారి రైతులను దగా చేస్తున్నా బోర్డు అధికారులు మామూళ్ల మత్తులో పడి పట్టించుకోవడం లేదు.

రైతుల గగ్గోలు

సర్ఫ్ కూడా పంటల కీటక నాశినే

వేపచమురు, సర్ఫ్‌తో పైర్లకు వచ్చే తెగుళ్లను నివారించవచ్చని నిరూపిస్తున్నాడు కోడూరు రైతు. తోటపల్లి గూడూరు మండలం కోడూరు గ్రామానికి చెందిన రైతు కామిరెడ్డి హరికిషోర్‌రెడ్డి చిన్న చిట్కాతో తెగుళ్లను నివారించుకొని రైతులకు ఆదర్శంగా నిలిచాడు. పైర్లకు తరచూ వచ్చే మోము పిప్పి, తెల్లతెగులు, మెడవిరుపు నివారణకు మోనోక్రోటోపాస్, ఇతర క్రిమి సంహారక మందులు ఒక లీటరుకు అర కిలో వేపచమురు, వంద గ్రాముల సర్ఫ్ కలిపి పైరుపై పిచికారి చేస్తే తెగుళ్లు పత్తాలేకుండా పోతాయని ప్రయోగాత్మకంగా నిరూపించాడు. దీని ఫలితంగా మసూరిలో అధిక దిగుబడి సాధించాడు.

ఉదయగిరిలో భూ ఘర్షణలు

భూముల కొనుగోళ్ల అమ్మకాలు గతంలో పట్టణాలు, నగరాలకు పరిమితమై వుండేవి. నేటి మాటతో భూ వ్యాపారుల్లో కోట్లు సంపాదించిన వారిని చూసి భూ లావాదేవీలు వల్లెలకు ప్రాకాయి. బడా వ్యాపారులు, బ్రోకర్ల చూపు పడడంతో భూముల ధరలకు రెక్కలు రావడంతో పాటు భూ ఘర్షణలకు నెలవుగా ఉదయగిరి ప్రాంతం మారింది. ఉదయగిరిలో భూ లావాదేవీలు ప్రారంభంలో ఆర్థిక పరమైనవిగా వుండగా రానురాను ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి. ఉదయగిరి నియోజక వర్గంలో మర్రిపాడు మండలంలో నెల్లూరు – ముంబాయి రోడ్డు, నందవరం – ఉదయగిరి రోడ్డు, కనిగిరి – బద్వేల్‌రోడ్డు, సీతారాంపురం, గండిపాళెం, కావలి రోడ్డు, ఆత్మకూరు, చాకలికొండ, కలిగిరి, పామూరు రోడ్ల వెంబడి భూములకు ఎక్కడాలేని గిరాకీ వచ్చింది. అసలు హక్కుదారులైన రైతులకు మాత్రం పదీపరక చేతుల్లో పెట్టి వ్యాపారులు మాత్రం కోట్ల రూపాయలను ఆర్జిస్తున్నారు. భూ వ్యాపారాల్లో ఆదాయాలు వుండడంతో టీచర్లు, ఇంజినీర్లు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులకు పంగనామాలు పెట్టి ఈ వ్యాపారంలో బిజీ బిజీగా వున్నారు. పోలీసులు, రెవెన్యూ వుద్యోగులు పోటాపోటీగా వ్యాపారాలు చేస్తుండడంతో ఘర్షణలు జరుగుతున్నాయి. ప్రతి గ్రామంలోనూ బ్రోకర్ల కార్యాలయాలు తెరచి వుండడంతో గ్రామాల్లో ఉద్రిక్తత నెలకొంది. ఈ వ్యాపారాన్ని ప్రభుత్వం అదుపులో పెట్టాల్సిన అవసరం ఎంతైనా వుంది.

ఇది రైతు ప్రయోగం

ఆత్మకూరు దాహార్తి తీరనుంది

ఆత్మకూరు పట్టణంలో ప్రారంభమైన రెండవ తాగునీటి పథకం నిర్మాణ పనుల వల్ల ఇక్కడి ప్రజల దాహార్తి తీరనుంది. ప్రస్తుతం అమలులో వున్న తాగునీటి పథకం పాతికేళ్ల కిందట ఏర్పాటైంది. జనాభా పెరగడంతో వారికి సరిపడా నీటి సరఫరా అందక ఇబ్బందులు ఎదుర్కొంటుండేవారు. ఈ పరిస్థితుల్లో ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు, సర్పంచ్ డాక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డిల చొరవతో రెండవ మంచినీటి పథకం పనులు 2.3 కోట్లతో ప్రారంభమయ్యాయి. మొత్తం ఐదు ఓవర్‌హెడ్ ట్యాంకులు, అప్పారావుపాళెం వద్ద పెన్నానదికి ఆనుకొని

తొలవ 14వ పేజీలో

Statement about ownership and other particulars about the Newspaper

ZAMIN RYOT (TELUGU WEEKLY)

NELLORE - 524 001, ANDHRA PRADESH

FORM - IV (See Rule 8)

1.	Place of Publication	:	D.No. 16/339, 2nd Floor Venkataramana Vilas Trunk Road, NELLORE - 524 001
2.	Periodicity of Publication	:	Weekly
3.	Printer's Name Nationality & Address	:	N. Dolendra Prasad Indian 16-3-629, Ramamurthy Nagar NELLORE - 524 003
4.	Publisher's Name Nationality & Address	:	- do -
5.	Editor's Name Nationality & Address	:	- do -

6. Name and Addresses of the individuals who own the newspaper and partners or share holders holding more than one percent of the total capital.

ZAMINRYOT COMMITTEE

1.	Sri T. Vanamali Flat No:302, Himagiri Towers Side of Kalyan Nagar - Venture III Bus Stand Mothi Nagar, Hyderabad - 500 018	:	President
2.	Sri N. Dolendra Prasad 16-3-629, Ramamurthy Nagar Nellore - 524 003	:	Member
3.	Sri N. Yamini Chandra Zamin Ryot Bldgs., 1st Street, Chandramouli Nagar NELLORE - 524 004	:	Member
4.	Sri N. Kosalaram 3D, 7th Block, Kences Enclave Ramakrishna Street North Usman Road, T.Nagar, CHENNAI - 600 017	:	Member

I, N. Dolendra Prasad hereby declare that the particulars given above are true to the best of my knowledge.

N. DOLENDRA PRASAD, Publisher

రిమ్‌జిమ్ హోం జిమ్

నేటి యాంత్రిక జీవనంలో పొద్దున లేచింది మొదలు ఉరుకులు, పరుగులతో ఆడ, మగ అనే తేడా లేకుండా ఎవరికి వారు బిజీ జీవితాన్ని గడుపుతున్నారు. ఉద్యోగం, వ్యాపారాల్లో నిత్యం ఒత్తిడిని ఎదుర్కొంటూ శారీరకంగా, మానసికంగాను అలసిపోతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో పొద్దునే కొద్దిసేపు అలా బయటకు వెళ్లి వ్యాయామం చేసేందుకు, వాకింగ్, జాకింగ్ చేసేందుకు సమయం వుండక, వీలు కుదరక కొద్దిపాటి వ్యాయామం లేకుండా ఇబ్బంది పడేవారే పలువురున్నారు. ఇటువంటి వారికోసం తమ ఇంట్లోనే రన్నింగ్, జాగింగ్, సైక్లింగ్ చేసుకొనేందుకు వీలుగా వ్యాయామ పరికరాలను వివిధ కంపెనీలు అందిస్తున్నాయి. ఆ యంత్రాలను ఉపయోగించి తమ శరీరాకృతిని తీర్చిదిద్దుకోవడంతో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

నెల్లూరు ట్రంకురోడ్డులో వుండే అఫ్షాన్ హెల్త్ అండ్ ఫిట్‌నెస్ ఎక్విప్‌మెంట్స్ వారు వివిధ వ్యాయామ పరికరాలను నగర ప్రజలకు అందు బాటులోకి తెచ్చారు. ఈ షాపులో మహిళలు, పురుషులకు పనికివచ్చే వ్యాయామ పరికరాలు వేర్వేరుగా వున్నాయి. ముఖ్యంగా ఎక్కువ మంది వినియోగించే ట్రెడ్‌మిల్ రెండు రకాల్లో లభ్యమవుతున్నాయి. వాకింగ్ ట్రెడ్‌మిల్ మ్యానువల్, ఆటోమేటిక్ ఇక్కడ దొరుకుతున్నాయి. వ్యాయామం చేసేవారే తమ పాదాలతో ట్రెడ్‌మిల్‌ను కదిలించుకుంటూ తిరిగేది మ్యానువల్. రెండవది ఆటోమేటిక్ ట్రెడ్‌మిల్. దీనిలో మోటారుతో ట్రెడ్‌మిల్‌ను అనుసంధానం చేసి వుంటారు. దీనిపై రన్నింగ్, జాగింగ్, వాకింగ్ చేయాలనుకొనేవారు మిషన్‌ను ఆన్‌చేసి ఆ స్పీడు పైనే తమ వ్యాయామాన్ని కొనసాగించాల్సి వుంటుంది. స్పీడ్‌అడ్జెస్ట్‌మెంట్ సౌకర్యం వుంది. ఆటోమేటిక్ ట్రెడ్‌మిల్స్‌లో 3హెచ్‌పి మోటారు నుంచి 5హెచ్‌పి మోటారు కలిగి వుండేవి వున్నాయి. ఆటోమేటిక్ ట్రెడ్‌మిల్ మోటారు సామర్థ్యాన్ని బట్టి ఇరవై ఆరువేల నుంచి డెబ్బయి ఐదువేల రూపాయల ధరల్లో వున్నాయి. అలాగే మ్యానువల్ ట్రెడ్‌మిల్ తొమ్మిది వేల రూపాయల నుంచి పదమూడు వేల రూపాయల వరకు న్నాయి. సైక్లింగ్ చేసేందుకు ఉపయో గించే సైకిళ్లు మ్యానువల్, ఎలక్ట్రికల్ రెండు మోడళ్లలోనూ దొరుకుతున్నాయి. ఈ మోడల్ సైకిళ్లలో కూర్చొని సైకిల్ తొక్కడం, నిలబడి సైక్లింగ్ చేసేందుకు వీలుగా వున్నాయి. ఎలక్ట్రికల్ మాగ్నటిక్ సైకిల్ వుంది. ఈ స్లైక్లింగ్‌కు వాడే యంత్రాలు ఆడవారికి, మగవారికి వేర్వేరుగా తయారు చేసి వున్నాయి. ఈ సైకిల్ ధర ఇరవై ఆరు వేల రూపాయలు పలుకుతుంది. ఏ వయసులోనైనా, మోకాళ్ల నొప్పులతో బాధపడే వారికి సైక్లింగ్ మంచి వ్యాయామం కావడంతో ఎక్కువ మంది పిల్లలు, పెద్దలు ఈ సైకిల్స్‌నే ఎక్కువగా కొనుగోలు చేస్తు న్నారు. పొట్ట తగ్గేందుకు, అబ్డామినల్ ఎక్సర్‌సైజుకు ఎబి క్రంచ్ బాగా ఉపకరిస్తుంది. చిన్నా, పెద్ద సైజుల్లో అందుబాటులో వుండే క్రంచ్‌లు వినియోగించినట్లయితే, పొట్ట తగ్గిపోతుంది. అదేవిధంగా జిమ్‌లతో ఎక్సర్‌సైజుకు వీలుండే విధంగానే హోంజిమ్ పేరుతో అఫ్షాన్ అందిస్తోంది. ఈ హోంజిమ్‌లో వెయిట్ లిఫ్టింగ్, తదితర సౌకర్యాలున్నాయి. ఎవరికి వారు తాము చేయాలనుకొన్న వెయిట్ రింగ్స్‌ను వుంచుకొని ఎక్సర్‌సైజులు చేయవచ్చు. ఈ సంస్థ అందించే ట్రెడ్‌మిల్స్ ఇతర వ్యాయామ పరికరాలు సులభంగా మడుచుకొని ఇంటిలో ఓ మూలకు సర్దుకొనే అవకాశం వుండడంతో ఎక్కువ స్థలం ఆక్రమిస్తాయన్న చింతలేదు. వీటితో పాటు డంబెల్స్, వెయిట్ రింగ్స్, ఫైబర్, స్టీలువి అందుబాటులో వుంచినట్లు అఫ్షాన్ నిర్వాహకులు చెబుతున్నారు.



చెప్పుల సోయగం ఏమని చెప్పను?

శరీరాన్ని ఎండ, గాలి నుంచి రక్షించుకొనేందుకు దుస్తులు ధరిస్తున్నట్లే పాదాలను రక్షించుకొనేందుకు పాదరక్షలు ఎంతగానో ఉపయోగపడతాయి. చెప్పులంటే మొదట్లో స్లిప్పర్స్, హవాయి చెప్పులు మాత్రమే వుండేవి. మారుతున్న కాలానికి అనుగుణంగా వేషధారణలో మార్పులు వచ్చినట్లే, చెప్పుల్లోనూ అనేక మార్పులను సంతరించుకున్నాయి. నేటి ఫ్యాషన్‌కు తగినట్లు చెప్పుల్లో అనేక రకాలు మార్కెట్‌లో అందుబాటులో వున్నాయి. మహిళలకు సంబంధించి అనేక రకాల చెప్పులను అందిస్తోంది ట్రంకురోడ్డులోని ప్రాఫిటబుల్ షూమార్టు. ఫ్యాషన్ ప్రపంచంతో పోటీ పడుతున్న యువతులకు, మహిళలకు విభిన్న మోడల్స్‌లో చెప్పులు ఇక్కడ దొరుకుతాయి. లిబర్టీ, యాక్షన్, మేడమ్స్, ఎవ్‌రిచ్, రిచ్‌లేడీ, ఆస్కార్ తదితర కంపెనీలు తయారు చేసిన చెప్పులు మార్కెట్‌లో అందుబాటులో వున్నాయి. వీటిలో ఫ్లాట్‌మోడల్స్, హీల్స్, హైహీల్స్, పాయింట్ హీల్, గ్లాస్ హీల్, పెన్సిల్ హీల్ తదితర రకాల మోడల్స్ మహిళలను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. పెన్సిల్ హీల్, గ్లాస్ హీల్, పాయింట్ హీల్ చెప్పులను ధరించేందుకు యువతులు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. అలాగే ఫ్లాట్ మోడల్స్, హీల్ మోడల్ చెప్పులకు ఎల్లప్పుడూ గిరాకే. ఫ్యాషన్ ట్రెండ్‌తో సంబంధం లేకుండా సాధారణ రకం చెప్పులకు ఎప్పుడూ డిమాండ్ వుండనే వుంది. బెల్ట్‌షూ, కట్‌షూలతో పాటు మెడికేటెడ్ చెప్పులు మార్కెట్‌లో అందుబాటులో



తొరవ 14వ పేజీలో

బాలప్రతిభ

శభాష్! దినేష్!!

లక్ష్యాన్ని అధిగమించాలన్న తపన, పట్టుదల వుండాలే గాని పేదరికం అడ్డు రాదని నిరూపిస్తున్నాడు విడవలూరు మండలం గొల్లపాళెంకు చెందిన డోకు దినేష్. గొల్లపాళెం ప్రాథమిక పాఠశాలలో నాల్గవ తరగతి చదువుతున్న దినేష్ చిన్నప్పటి నుంచే క్రీడలపై ఆసక్తి. పరుగుపందెం, హైజంప్, లాంగ్‌జంప్ ఏదైనా తన వయసుకు మించిన వారితోనూ సై అంటే సై అని పోటీలలో పాల్గొనేవాడు. క్రీడల్లో జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకోవాలని చిన్ననాటి నుంచే కసిగా సాధన చేసేవాడు. పేదరికం ఆ చిన్నారి ఆశలకు అడుగడుగునా అడ్డు పడుతూ వస్తున్నా గ్రామస్తులు, ఊరి పెద్దలు, దాతల సహాయంతో ఆటల పోటీల్లో పాల్గొంటూ వస్తున్న దినేష్ స్పోర్ట్స్ స్కూల్ ఎంపికకు జరిగిన పోటీల్లో పాల్గొని జిల్లా పేరు ప్రఖ్యాతులు ఇనుమడింప చేశాడు. దినేష్ తల్లితండ్రులు డోకు నాగమణి, వెంకటరమణలు కూలీకి వెళ్తూ వచ్చిన సంపాదనతోనే కుటుంబాన్ని పోషించుకొంటున్నారు. అంతటి పేదరికంలో పుట్టిన దినేష్ అకుంఠిత దీక్షదక్షలతో జిల్లా నుంచి స్పోర్ట్స్ స్కూల్‌కు ఇప్పటి వరకు ఎంపికైన ఏకైక విద్యార్థిగా రికార్డు సృష్టించాడు. మొదటగా హైదరాబాదులో స్పోర్ట్స్ స్కూల్ వారు నిర్వహించిన తొలి విడత పోటీల్లో ప్రథమంగా నిలవడంతో పాటు, కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశానికై నిర్వహించే ఫైనల్ పోటీల్లోనూ అసమాన్య ప్రతిభా పాటవాలతో ప్రథమునిగా నిలిచి అందరి దృష్టినీ ఆకర్షించాడు. స్పోర్ట్స్ స్కూలు వారు నిర్వహించిన 500 మీటర్లు, 800 మీటర్ల పరుగు పందెంలోనూ, షటిల్ రన్‌లోనూ, లాంగ్‌జంప్, హైజంప్, బాల్‌త్రో, ఫ్రాగ్ జంప్ అన్ని పోటీల్లోనూ ప్రథమంగా నిలవడం దినేష్‌కు క్రీడలపై వున్న ఆసక్తికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. జిల్లా నుంచి స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికైన సందర్భంగా దినేష్ మాట్లాడుతూ జాతీయ స్థాయి క్రీడాకారునిగా గొప్ప పేరు తెచ్చుకోవాలన్నదే తన ఆశయమంటున్నాడు. పిఇటి ఉపాధ్యాయుడు ముజీర్, గ్రామ పెద్దలు



తనకు అందించిన సహకారం మరువలేనంటున్నాడు దినేష్. స్పోర్ట్స్ స్కూల్‌లో తర్ఫీదు పొంది సింహపురి గర్వించే క్రీడాకారుడుగా దినేష్ తయారు కావాలని ఆశిద్దాం.

ఉత్తరక్రియలు



కుంచం మురళీకృష్ణారెడ్డి గారు
మరణం : 17.02.2007

నా బావ మరిది

కుంచం మురళీకృష్ణారెడ్డి గారు

17.02.2007 శనివారం స్వర్గస్థులైనారు.
వారి అకాల మరణం మాకు తీరని లోటు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

పెద్దకర్మ : తేది 3.3.2007 శనివారం
వాకాడు మండలం యర్రగాటిపల్లి గ్రామం గద్దలమిట్టలోని
బుర్ల ప్రసాద్‌రెడ్డి గారి స్వగృహము నందు జరుగును.
కావున తెలియజేయడమైనది.

ఇట్లు
కొల్లి మల్లిఖార్జునరెడ్డి & బ్రదర్స్

అద్దాలలో ఎన్నెన్నో అందాలు


చేయించుకోవడం పట్ల జనంలో ఆసక్తి పెరిగింది. అద్దంపై ప్రకృతి సోయగాలు, అందమైన పక్షులు, దేవుని బొమ్మలు, అభిమాన కథానాయకుల చిత్రాలు ఇలా ఒకటేమిటి చెప్పుకుంటూ పోతే ఎన్నో చిత్రాలను అద్దాలపై డిజైన్ చేయించుకోవచ్చు. యాసిడ్‌వాష్ పెయింటింగ్, ఎయిర్‌బ్రష్ పెయింటింగ్, డీప్ హెచింగ్, ఒరిజినల్ స్టైల్ తదితర రకాల గ్లాస్ డిజైన్లు వున్నాయి. వారి వారి అభిరుచులకు తగిన విధంగా గ్లాస్ డిజైన్లు చేయించుకుంటుండడంతో గ్లాస్ డిజైనింగ్ వర్క్‌కు డిమాండ్ వుందని నంతపేటలోని బిస్మిల్లా గ్లాస్ డిజైనింగ్ వర్క్ నిర్వాహకులు చెప్పారు. గతంలో పెద్ద పెద్ద నగరాల్లో మాత్రమే ఈ డిజైనింగ్ వర్క్స్ వుండడంతో అక్కడ మాత్రమే ఇళ్లకు, పెద్దపెద్ద షాపింగ్ కాంప్లెక్స్‌లు, కార్పొరేట్ సంస్థలు మాత్రమే అద్దాలపై డిజైన్ చేయించుకొని భవనాలను మరింత అందంగా తీర్చిదిద్దుకొనేందుకు అవకాశం వుండేది. క్రమేణా పట్టణాలు, నగరాల్లోనూ గ్లాస్ డిజైనింగ్ చేసే వర్కర్లు రావడం, అందరికీ అందుబాటు ధరల్లో డిజైనింగ్ వర్క్ వుండడంతో నేడు ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన డిజైన్లను గ్లాస్‌పై వేయించుకొని హాలు, బెడ్‌రూము, కిచెన్‌లలో వుంచుతున్నారు. గ్లాస్ డిజైన్‌లలో ఒరిజినల్ స్టైల్, యాసిడ్‌వాష్ డిజైన్లను చూస్తే గట్టిగా కొడితేనే పగిలిపోయే అద్దాన్ని చెక్కడం, దానిపై రకరకాల బొమ్మలను, ఫొటోలను డిజైన్లు చేయడం చూస్తుంటే డిజైనింగ్ కార్మికుల్లో దాగిన కళను అర్థం చేసుకోవచ్చు. ఎక్కువ మంది పెయింటింగ్‌కో కూడిన డిజైన్లను చేయించుకునేందుకే ఆసక్తి కనపరుస్తున్నారని డిజైనర్లు చెబుతున్నారు. అందరికీ అమితంగా ఆకట్టుకునే ఈ డిజైనింగ్ వర్క్‌కు ఆయా డిజైన్లను బట్టి అడుగు మువ్వు ఐదు రూపాయల నుంచి వసూలు చేస్తున్నట్లు బిస్మిల్లా డిజైనింగ్ వర్క్ నిర్వాహకులు చెబుతున్నారు.



ఇంటిని, షాపు లను అందంగా అలంకరించుకోవాలని, చూడగానే ఆకట్టుకొనేలా తీర్చిదిద్దుకోవాలని వుండాలే గాని పలురకాల డిజైన్లు ఫ్లోరింగ్ దగ్గర్నుంచి సీలింగ్ వరకు అందుబాటులో వున్నాయి. ఇలాంటి వాటిలో చెప్పుకోదగినవి గ్లాస్ డిజైన్స్. మామూలుగా ఇళ్లలో అద్దాల కిటికీలను వాడుతుంటాము. ఆ అద్దాలకే కొంచెం డిజైన్ చేయిస్తే మరింత అందంగా తయారవుతాయి. కిటికీలు, ఎలివేషన్ అద్దాలు, సీలింగ్ గ్లాసెస్, బెడ్‌రూంలకు వాడే అద్దాలపై డిజైన్లు

వహ్వారే! కారం దోశ

దోశలంటే ఇష్టపడని వారుండరు. అందులోనూ దక్షిణాది రాష్ట్రాల వారు దోశలను మహా ఇష్టంగా తింటారు. దోశల్లో రకరకాలున్నాయి. సాదా దోశ, స్పెషల్ సాదా, ఆనియన్, రవ్వ దోశ, మసాలాదోశ, సెట్‌దోశ, నేపాల్ దోశ, 70ఎంఎం దోశ, నెయ్యిదోశ, కారందోశలు హోటళ్లు, టిఫిన్ సెంటర్లలో తయారవుతున్నాయి. ఎన్నిరకాల దోశలున్నా అన్నింటిలో ఎక్కువ మంది ఇష్టంగా తినేది నెయ్యి, కారం దోశలే. ఎన్ని హోటళ్లున్నా నెయ్యి, కారం దోశలకు మాత్రం నెల్లూరు నగరంలో జొన్నలగడ్డవారి వీధిలో వుండే టిఫిన్ సెంటర్ ఎంతో ప్రసిద్ధి చెందింది. ఈ టిఫిన్ సెంటర్‌లో దోశలు తినేందుకు జనం ఎగబడతారు. కేవలం సాయంత్రం సమయంలో మాత్రమే ఈ సెంటర్ పెడతారు. ఒకసారి దోశలు తిన్న వారెవరైనా మళ్లీ మళ్లీ ఇక్కడకే వచ్చి దోశలు తినాలనుకుంటారు. నోట్లో వేసుకుంటే కరిగిపోయేలా వుండే దోశలు తినేందుకు వచ్చినవారు గంటల తరబడి వేచి వుంటున్నారంటే ఆ టిఫిన్ సెంటర్‌లో దోశల రుచి ఏపాటిదో అర్థమవుతుంది. నెయ్యి దోశల అంగడిగా పేరు పొందిన ఇక్కడకు సాయంత్రం పూట కారం దోశ, నెయ్యి దోశలను తినను వివిధ ప్రాంతాల నుంచి ప్రజలొస్తారు. అదేవిధంగా జిల్లా కేంద్రానికి వివిధ పనుల మీద వచ్చేవారు ఒక్కసారైనా వీలు చూసుకుని ఇక్కడ నెయ్యి దోశలు తినాలనుకొంటారు. చిన్నా, పెద్దా, గొప్ప, బీదా తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ నెయ్యి దోశ అంగడి వద్ద వేచి వుంటారు. ఈ అంగడి వద్ద ఆగి వుండే కార్లు, స్కూటర్లను చూసినట్లయితే ఈ నెయ్యికారం దోశకు వుండే డిమాండ్ తెలుస్తుంది. నెల్లూరులో ఏ ప్రాంతాన్నైనా తెలియని వారు వుంటారేమో గాని నెయ్యి దోశల అంగడి ఎక్కడంటే మాత్రం ఠక్కున చెప్పేస్తారు. అంతగా పేరు పొందిన టిఫిన్ సెంటర్ నిర్వాహకులు మాత్రం గతకొన్ని సంవత్సరాలుగా కస్టమర్లను నిరాశ పరచకుండా మొదటి నుంచీ ఒకే క్వాలిటీతో దోశలను అందిస్తూ వుండటం పట్ల దోశాభిమానులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు బియ్యం, నెల్లూరు చేపల పులుసు ప్రక్కన నెల్లూరు నెయ్యికారం దోశలు కూడా చేరాయంటే అతిశయోక్తి కాదు.



పాపం! కుచేల కూలీలు

సమాజంలో బ్రాహ్మణులు అంటేనే ఉన్నత స్థితిలో వుంటారని అందరూ అనుకొంటుంటారు. కర్మకతువుండగా వీరికి సహాయకులుగా మంత్రాలు రానివారు 20 మంది వున్నారు. కర్మకతువులకు బ్రాహ్మణులైతే



వులు, శుభకార్యాలు జరిపించాలంటే తప్పనిసరిగా బ్రాహ్మణులు వుండాల్సిందే. మంచి చెడ్డలకు ముహూర్తాలు కూడా బ్రాహ్మణోత్తములు పెడుతుంటారు. అయితే బ్రాహ్మణులలో ఆర్థిక పరిస్థితులు సరిగాలేని వారు అనేక మంది వున్నారు. వీరంతా రోజు కూలీకి పౌరోహిత్యానికి వెళ్తుంటారు. కూలీకి వెళ్లే బ్రాహ్మణులు నెల్లూరు నగరంలో లెక్కలేనంత మంది వున్నారు. వీరందరూ నగరంలోని వివిధ ప్రాంతాల్లో అద్దె ఇళ్లలో నివసిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం కూలీకి వెళ్లే బ్రాహ్మణులందరూ ట్రంకురోడ్డు సీమా సెంటర్‌లో సమావేశమవుతారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎవరైనా వచ్చి వివిధ కార్యాలకు పిలుస్తారని ఎదురు చూస్తుంటారు. ఎవరు రాకుండా పోతే మధ్యాహ్నం భోజనానికి వెళ్లి తిరిగి సాయంత్రం 5గంటలకు సీమా సెంటర్‌కు చేరుకుని రాత్రి 9గంటల వరకు ఇళ్లకు వుంటారు. సంవత్సరంలో 8 నెలలు మాత్రమే కూలీ బ్రాహ్మణులకు పని దొరుకుతుంది. మిగిలిన 4నెలలు ఖాళీగానే గడపాల్సి వుంటుంది. సీమా సెంటర్‌లో వుండే కూలీ బ్రాహ్మణుల్లో వేదమంత్రాలు వచ్చినవారు 80 మంది 4వేలు, ఆర్యవైశ్యులైతే 2వేలు, ఇతర వర్గాలకు చెందిన వారు 5వందల నుంచి వెయ్యి రూపాయల వరకు కూలీగా ఇస్తారు. వివాహాలు, శుభకార్యాలకు బ్రాహ్మణులు 4వేలు, రెడ్లు, ఆర్యవైశ్యులు వెయ్యి నుంచి రెండు వేలు, ఇతర వర్గాలకు చెందినవారు వెయ్యి రూపాయలు కూలీ ఇస్తారు.

కూలీకి వెళ్లే పేద బ్రాహ్మణులకు ఇతర పనులలో అనుభవం లేకపోవడంతో కేవలం కర్మకాండలు, వివాహాలు జరిపించడం కోసం పరిమితమయ్యారు. దీంతో చేతినిండా సంపాదన లేకపోవడంతో కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు చోటు చేసుకుంటున్నాయి. ఆర్థిక ఇబ్బందుల నుంచి కొంత వెసులుబాటు చేసుకునేందుకు ప్రతి శుక్రవారం పలు ప్రయివేటు సంస్థలు, షాపుల వద్దకు వెళ్లి పూజలు నిర్వహించి తృణమోహణమో తీసుకుంటున్నారు.

నగరంలోని కూలీ బ్రాహ్మణులకు ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటి సహాయం అందడం లేదు. పి.వి.నరసింహారావు ప్రధానమంత్రిగా వుండి నెల్లూరు వచ్చినప్పుడు పేద బ్రాహ్మణులకు ఇళ్ల స్థలాలు కేటాయించి, పక్కా

తరువ 14వ పేజీలో

వారఫలాలు

తేది 3-3-2007 నుంచి 9-3-2007 వరకు రవి, బుధ, రాహువులు మంధంలో; శుక్రుడు మీనంలో; కుజుడు మకరంలో; గురువు వృశ్చికంలో; శని కర్కాటకంలో; కేతువు సింహంలో; సింహ, కన్య, తుల రాశుల్లో చంద్రుడు సంచరిస్తారు.



మేషం
(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

శక్తిహీనత, నేత్రరోగాలు, ప్రమాదాలు వీటి వల్ల బాధలుంటాయి. కుటుంబంలో అభిప్రాయ భేదాలుంటాయి. సదవగాహన వుండదు. సంతాన అనారోగ్యం ఆందోళన కల్గిస్తుంది. దైవభక్తిని పెంపొందించుకోవాలి. ధనాదాయ విషయంలో మిశ్రమ ఫలితాలుంటాయి. అనవసరపు గృహోపకరణాలు కొంటారు. భూ సంబంధ ధనాదాయం చక్కగా వుంటుంది. భాగస్వాములతో జాగ్రత్తగా మెలగకుంటే నష్టాలు తప్పవు.



వృషభం
(కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగశీర్ష 1,2 పా.)

ఆరోగ్య విషయంలో పెద్దగా ఇబ్బందులుండవు. అలర్జీ బాధలుంటాయి. కుటుంబ సభ్యుల మధ్య సహకార సంబంధాలు చక్కగా వుంటాయి. రావలసిన బాకీలు వసూలవుతాయి. ధనాదాయం చక్కగా వుంటుంది. వ్యాపారులకు మిశ్రమ ఫలితాలుంటాయి. నష్టాలుండవు. వృత్తిలోని వారికి శ్రమాధిక్యత మిగులుతుంది. గృహిణులకు సంతాన మూలక కష్టాలుంటాయి. విద్యార్థులకు శ్రమ వుంటుంది.



మిథునం
(మృగశిర 3,4 పా., ఆర్ద్ర పునర్వసు 1,2,3 పా.)

ఆరోగ్యం సాధారణం. మానసిక శ్రమ వుంటుంది. భార్యా భర్తల సంబంధం చక్కగా వుంటుంది. కుటుంబ సభ్యుల సహకారం బాగుంటుంది. ధనాదాయం బాగుంటుంది. రుణతాతలు స్వయంగా ముందుకు వస్తారు. గృహ, భూవసతుల మూలంగా ధనలాభం. వ్యాపారులకు చాలా చక్కనికాలం. నూతన భాగస్వాములు, కస్టమర్స్ ఏర్పడుతారు. ఉద్యోగులు, గృహిణులకు, విద్యార్థులకు బాగుంటుంది.



కర్కాటకం
(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

ఊపిరితిత్తులు, కంటికి సంబంధించిన బాధలుంటాయి. కుటుంబ సభ్యులు తగిన సమయంలో తగిన రీతిలో మంచి ఆలోచనలను అందిస్తారు. భార్యాభర్తల సంబంధం బాగుంటుంది. నూతన ధన మార్గాన్వేషణ సఫలమవుతుంది. ఆదాయాన్ని మించి ఖర్చులుంటాయి. వ్యాపారులకు ధనాదాయం బాగుంటుంది. వృత్తిలోని వారికి మంచి ఆదాయకాలం. గృహిణులకు విసుగు, శ్రమ ఎక్కువ. విద్యార్థులకు చదువు సాగదు.



సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. బిపి బాధలుంటాయి. విందులు వినోదాల్లో పాల్గొంటారు. నూతన బంధు మిత్ర సమాగమం. కుటుంబంలో సఖ్యత వుంటుంది. ధనాదాయం చక్కగా వుంటుంది. వాహనాలు కొనే అవకాశాలున్నాయి. భాగస్వామ్యులతో ఇబ్బందులుంటాయి. వ్యాపారులకు కలిసివచ్చే కాలం. వృత్తిలోని వారికి కష్టానికి తగ్గ ఫలితముంటుంది. ఉద్యోగులు అనుకొన్నవి సాధిస్తారు.



కన్య
(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

అనారోగ్య బాధలధికం. జ్వరం, నిద్రలేమి, గాయాలకు అవకాశం వుంది. శివుడిని కొలవాలి. మృత్యుంజయ జపాదులు మంచిది. భార్యాభర్తల మధ్య కలతలొస్తాయి. ఇరుగు పొరుగు వారితో సదవగాహన వుండక పోవచ్చు. ఒత్తిళ్లు ఎక్కువగా వుంటాయి. ఆర్థిక లావాదేవీలు చక్కగా వుండవు. వృత్తిలోని వారికి పోటీ ఎక్కువ. ఉద్యోగులకు అధికారుల నుంచి అసహ్యమైన పరిస్థితి ఏర్పడుతుంది.

మార్చి తిథులు
ఫాల్గుణ శుద్ధ

3	శని	పౌర్ణమి	తె.4.44గం.ల	వ

ఫాల్గుణ బహుళ

4	ఆది	పాడ్యమి		పూర్తిగా
5	సోమ	పాడ్యమి	ఉ.6.59గం.ల	వ
6	మంగళ	విదియ	ఉ.9.28గం.ల	వ
7	బుధ	తదియ	మ.12.06గం.ల	వ
8	గురు	చవితి	మ.2.43గం.ల	వ
9	శుక్ర	పంచమి	సా.5.09గం.ల	వ

పి.ఎం.గోపాలాచారి,
16/1020, పొగతోట, నెల్లూరు - 1.


పంచాంగం

3తేది హోలీపండుగ. 5తేది సోమవారం రంగనాథుని రథోత్సవం. ఉదయం 11 నుంచి 12 గంటల మధ్య వృషభ లగ్నం. 5తేది ఉదయం 10.30 నుంచి 12 గంటల మధ్య వృషభ లగ్నం, 7తేది 7 నుంచి 8 గంటల మధ్య కన్యాలగ్నంలో గృహప్రవేశ, వివాహాలకు, మీనలగ్నంలో ఉపనయనాలకు సుముహూర్తాలున్నాయి.



తుల
(చిత్త 3,4పా., స్వాతి, విశాఖ 1,2,3 పా.)

ఆరోగ్య పరిస్థితి హాయిగా వుంటుంది. కుటుంబంలో శాంతి నెలకొంటుంది. పరస్పర సహకారం బాగుంటుంది. సంతాన మూలక ఆనందం లభిస్తుంది. ఆదాయం చక్కగా వుండి అదుపులో వుంటుంది. వ్యాపారులకు చక్కనికాలం. భాగస్వాముల తోడ్పాటు వుంటుంది. వృత్తిలోని వారు ఇబ్బందులకు గురవుతారు. ఉద్యోగులకు రావలసినవి వస్తాయి. శ్రమ వుంటుంది. విద్యార్థులకు మంచి సమయం కాదు.



వృశ్చికం
(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఆరోగ్య విషయంలో పెద్దగా చెప్పుకోతగ్గ ఇబ్బందులు లేకపోయినా ప్రేగులకు సంబంధించి బాధలుంటాయి. భార్యా భర్తల సంబంధం చక్కగా వుంటుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. సంతాన మూలక ఆనందం వుంటుంది. పుణ్యక్షేత్ర దర్శన జరుగుతుంది. ధన విషయంలో ఎలాంటి లోటు వుండదు. స్పెక్యులేషన్ లాభిస్తుంది. వ్యాపారులు వాణిజ్య పోకడలను గమనించి దీనికి తగిన రీతిలో స్పందించాలి.



ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

ఆరోగ్య లోపం వుండదు. దైవచింతన పెంచుకోవాలి. మానసిక ఒత్తిళ్లు దూరమవుతాయి. బంధువర్గ నుంచి ఇబ్బందులుంటాయి. భార్యకు అనారోగ్యం. ఆర్థిక విషయాలు చక్కగా వుంటాయి. లావాదేవీలు ఫలవంతమవుతాయి. అవసరానికి అందరూ ఆదుకొంటారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది. వ్యాపారులు కొంత ఇబ్బందులకు గురవుతారు. అవగాహన లోపమే కారణం. వృత్తిలోని వారికి పోటీ తప్పదు.




మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

ఈ రాశి వారికి కూడా ఆరోగ్య లోపం ఏదీ వుండదు. కుటుంబ సభ్యుల మధ్య పరస్పర సహకారం వుంటుంది. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. వివిధ మార్గాల గుండా అధిక ధనాదాయ సూచనలున్నాయి. రుణ విమోచన వుంటుంది. వ్యాపారులు తోటివారి సహకారంతో లాభార్జన చేస్తారు. వృత్తిలోని వారికి బాగుంటుంది. ఉద్యోగులకు విముక్తి లభిస్తుంది. గృహిణులకు, విద్యార్థులకు బాగుంటుంది.



కుంభం
(ధనిష్ఠ 3,4 పా., శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పా.)

వాతపు నొప్పులు, కీళ్లనొప్పులు, చెవి, ముక్కు, గొంతు వ్యాధుల బాధ వుంటుంది. దీర్ఘ రోగులకు కష్టకాలం. తల్లి ఆరోగ్యం ఆందోళన కల్గిస్తుంది. ఆర్థిక విషయాలు సంతృప్తికరంగా వుంటాయి. వ్యాపారులకు కొంత చేదు అనుభవం వుంటుంది. వ్యాపార విస్తరణకు కారణాంతరాల వల్ల స్థిరాస్తులు అమ్మే యోచన చేస్తారు. ఉద్యోగులకు పదోన్నతి అవకాశాలున్నాయి. విద్యార్థులకు మిశ్రమ ఫలితాలుంటాయి.



మీనం
(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

కీళ్లనొప్పులు, వాత ప్రకోపం వున్నా పెద్దగా పట్టించుకోతగ్గవి కాదు. బిపి వున్నవారు జాగ్రత్త వహించాలి. కుటుంబ సభ్యుల మధ్య సదవగాహన వుంటుంది. ఆర్థిక విషయాలు తృప్తికరంగా వున్నా అప్పులు చేయవలసి వుంటుంది. సమస్యలు మిత్రుల వల్ల తీరుతాయి. భాగస్వాముల వల్ల నష్టపోయే అవకాశాలున్నాయి. ఉద్యోగులకు చక్కని ప్రయోజనముంటుంది. విద్యార్థులకు బాగుంటుంది. రాజకీయులకు జాగ్రత్తగా వుండాలి.

బ్రహ్మస్థానం! వాస్తుకు ప్రాణం!!

వాస్తు సందేహాలు-సమాధానాలు
ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
జమీన్‌రైతు, నెల్లూరు -1

కె.శైలజ చెన్నై

★ వాస్తులో 'అదృష్టయోగం' ఎలా వస్తుంది. వివరణ రాయండి?

చతురస్ర, దీర్ఘ చతురస్ర గృహాల్లో నాలుగు సమాంతర రేఖల మధ్య స్థాన బిందువును 'బ్రహ్మ' స్థానం అంటారు. ఇది మొత్తం గృహం మధ్య భాగంలో వస్తే వాస్తుకు ప్రాణమై అదృష్టయోగాన్ని గృహస్థుకు కలుగజేస్తుంది.

డి.నాగరాజారావు కర్నూలు

★ నైరుతి, వాయువ్యాలు, ఆగ్నేయాల్లో సెప్టిక్ ట్యాంకులు వుండకూడదా? ఎందువల్ల?

నైరుతి మృత్యువు, వాయువ్యం సమస్యలు, ఆగ్నేయం రోగం అన్నారు వాస్తు శాస్త్రవేత్తలు.

బి.ఆర్.ప్రసాద్ కర్నూలు

★ సింహ ద్వారానికెదురుగా, మామిడి చెట్టు వుంది. వాస్తు ప్రకారం అలా వుండవచ్చా?

వృక్షం ద్వారానికి వచ్చేలా గృహం నిర్మించడం తప్పు. వాస్తు ప్రకారం అది తప్పు.

ఎస్.రామన్ చెన్నై

★ నిర్మాణాలకూ, భవనాలకు 'దశ' తిరగాలంటే ఏమి చేయాలి?

ప్రతి గదిలోనూ 'నాభిస్థానం' మూల మట్టానికి సరిగ్గా వుండేలా చూసుకుంటే ఆస్పత్రులు, విద్యాలయాలకు దశ తిరుగుతుంది.

బి.ఏడుకొండలు హైదరాబాద్

★ ఇంటివరకూ వాస్తు చూసుకుంటే భవిష్యత్తు బాగుంటుందా?

ఇల్లు, చుట్టూ పరిసరాల గృహాల వాస్తునుసరించాలి. లేకపోతే 'కోణ వేధ', 'బాహ్యాంతరవేధ' కలిగే ప్రమాదం వుంది.

ఎస్.అనురాధ హైదరాబాద్

★ దిక్కుల్ని 'చూపులు'గా మలుచుకొంటే అందరూ బాగుపడిపోరా?

ఉత్తరం, ప్లాను చూశాను. విశాలమైన మీ స్థలాల్లో ఈశాన్యం, వాయువ్యం, ఆగ్నేయం చూపులుగా మలుచుకొన్నంత మాత్రాన 'దిక్కులు' చివరికంటా కొనసాగాలి కదా?

కె.వి.సత్యనారాయణ సికింద్రాబాద్

★ తూర్పు, ఉత్తరం గోడలు, పశ్చిమ, దక్షిణం గోడలు ఏ పరిమాణంలో వుండాలి?

మీరు ఉత్తరంలో అన్నట్లు పశ్చిమ, దక్షిణాలు నాలుగు అడుగులు పెట్టి తూర్పు, ఉత్తరాలు మూడు అడుగులు పెట్టడం సరికాదు. ఎత్తు పల్లాలు అరడుగు (6అంగుళాలు)కు మించి వుండకూడదు.

ఎ.శకుంతలారావు నెల్లూరు

★ గృహం మనుగడను నిర్ణయించేది ఏవి?

ముహూర్తం, శంకుస్థాపన రీతి, స్థల మహాత్మ్యం (శ్రేష్ఠత్వం). సమాంతర నిర్మాణం కౌశలం. ఇవి గృహం మనుగడను (జీవిత కాలాన్ని) నిర్ణయిస్తాయి.

పి.శాంతకుమారి గూడూరు

★ మెట్లు నైరుతిలో వచ్చాయి. అశుభ రాదూడదంటున్నారు?

పశ్చిమ గృహానికి నైరుతి మెట్లు తప్పుకాదు. ఇంటికి వెనుక తూర్పు ఆగ్నేయంలో మెట్లు నిర్మించడం సరికాదు.

జమీన్‌రైతు
పొగతోట, నెల్లూరు - 524 001
ఫోన్: 0861 - 2327354

చందా

సంవత్సరానికి రూ.200లు
విదేశాలకు రూ.1000లు
చెక్కులు స్వీకరించబడవు.

కవిత

అమ్మ ఒ(బ)డి

వాడు అమ్మ గర్భ స్వర్గాన్నే
సర్వ స్వతంత్రుడు.
వాడికి బయటి ప్రపంచం
ఒక స్వేచ్ఛా బందిఖానా
నాగభైరవన్నట్టు
వాడు పుట్టుకతోనే
పుస్తకమౌతున్నాడు
వాడికి ఆటామాటా
చివరికి పాట కూడా
(అరువు) కిరాయి భాషే!
మాతృభాషలో – కమ్మగా
అమ్మా అనమంటే
వాడు మృతభాషలో
'మమ్మీ' అంటున్నాడు
అందుకే ఓ దేవుడా
తొమ్మిది నెల్లు కాదు
తొంభై ఏళ్లూ అమ్మ ఒడిలోనూ
కాకుంటే అమ్మ బడిలోనూ
ఆదుకునే అదృష్టాన్ని
ప్రసాదించు!!

– దా॥ తూమూరు సుధాకర్

అవినీతికి కల్పతరువు రాజీవ్ గృహకల్ప

పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అవినీతి కారణంగా ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరకుండా పోతున్నాయి. దీనిమూలంగా ప్రజల అవసరాలు తీరే పరిస్థితులు కూడా కనిపించడం లేదు. నగరంలో గృహవసతిలేని బలహీన వర్గాల ప్రజలకు అపార్టుమెంటు రూపంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని రాజీవ్ గృహకల్ప పథకాన్ని ప్రభుత్వం చేపట్టింది. భవన నిర్మాణ బాధ్యతలను హౌసింగ్ బోర్డుకు, లబ్ధిదారుల ఎంపిక, పర్యవేక్షణ బాధ్యతలను మునిసిపల్ కార్పొరేషన్ అధికారులకు అప్పగించింది. రాష్ట్రంలో అన్నిచోట్లా రాజీవ్ గృహకల్ప పథకంలో అపార్టుమెంటులు కట్టినా నెల్లూరులో అలస్యంగా ఇరుగాళమ్మగుడి ప్రాంతంలో స్థలసేకరణ చేశారు.

హౌసింగ్, కార్పొరేషన్ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం, అవినీతిదాహం మూలంగా నాసిరకంగా భవనాల నిర్మాణం జరుగుతుంది. ఇంకా అపార్టుమెంటులు పూర్తికాక ముందే అక్కడక్కడా గోడలకు నెరిలు కనిపిస్తున్నాయి. సిమెంటులో ఇసుక ఎక్కువగా కలపడం మూలంగా ఈ దుస్థితి దాపురించింది. ఈ పథకం కింద గృహాలు లేని మూడువేల మంది లబ్ధిదారులకు గృహ వసతి కల్పించాలన్న సంకల్పంతో భూసేకరణ చేసి అపార్టుమెంటుల రూపంలో భవన నిర్మాణాలు ప్రారంభించారు. అపార్టుమెంట్లలో కేటాయించిన ఒక్కో ప్లాట్‌కు సుమారు 75 వేల రూపాయలు ఖర్చు అవుతుందని గతంలో అధికారులు ప్రకటించారు. అపార్టుమెంటులో గృహం పొందిన లబ్ధిదారులు నెలకు వెయ్యి రూపాయల వంతున అప్పు చెల్లించాలి. తొలుత రాజీవ్ గృహకల్ప పథకం కింద గృహాలు పొందేందుకు అధిక సంఖ్యలో దరఖాస్తులు సమర్పించిన నగర ప్రజలు ప్రస్తుతం కొనసాగుతున్న అపార్టుమెంట్ల నిర్మాణ పనులు చూసి పెద్దగా ఆసక్తి కనపరచడం లేదు.

పునాది దగ్గర నుంచి అపార్టుమెంటు పూర్తయ్యే వరకు హౌసింగ్ బోర్డు ఇంజినీర్లు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. అపార్టుమెంట్లు నిర్మించే ఇంజినీర్ల పనితీరును పర్యవేక్షించేవారు లేకపోవడంతో వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. రాజీవ్ గృహకల్పకు సంబంధించిన ఏదైనా సమాచారం కోసం హౌసింగ్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌ను సంప్రదిస్తే ఆయన సమాధానం చాలా దురుసుగా ఇస్తున్నారు. రాజీవ్ గృహకల్ప పథకం అమలు చేసేది మునిసిపల్ కమిషనర్ అని ఏదైనా సమాచారం కావాలంటే కమిషనర్‌ను కలవమని తరిత కుంపో యిస్తున్నారాయన.

ఇది మాటలు నమ్మి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను కలిసి రాజీవ్ గృహకల్ప సమాచారం కావాలని అడిగితే ఆయన ఎగిరి గంతేస్తున్నారు. రాజీవ్ గృహకల్ప పథకం కింద అపార్టుమెంట్లు నిర్మించేది హౌసింగ్ బోర్డు అధికారులని వారిని కలిస్తే సమాచారం దొరుకుతుందని చెబుతున్నారు. వీరుచేసిన అవినీతి, అక్రమాలు బయట పడతాయన్న భయంతోనే ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ పోతున్నారు. హౌసింగ్ బోర్డు, మునిసిపల్ కార్పొరేషన్ అధికారుల పనితీరుపై దృష్టి సారించి, రాజీవ్ గృహకల్ప పథకం ఉద్దేశ్యాన్ని నెరవేర్చడానికి జిల్లా కలెక్టర్ గట్టి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా వుంది.



నెల్లూరు ఇరుగాళమ్మ గుడి వద్ద నిర్మిస్తున్న రాజీవ్ గృహకల్ప సముదాయం. ఇన్‌సెట్‌లో వీటి నిర్మాణానికి ఉపయోగిస్తున్న నాసిరకం సిమెంటు రాళ్లు.

ఏమైనా రాసుకోండి

రాజీవ్ గృహకల్ప పథకం కింద మూలాపేట సమీపంలో నిర్మిస్తున్న అపార్టుమెంట్లు గురించి పత్రికలలో ఇష్టానుసారంగా రాస్తున్నారు. అధికారులను సంప్రదించకుండా వార్తలు రాసుకుంటే ఏం జరుగుతుంది? అపార్టుమెంట్లకు సంబంధించిన సమాచారం నేను చెప్పను. మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను కలవండి.

– శ్రీనివాసరావు, ఇఇ, హౌసింగ్ బోర్డు, కల్లూరుపల్లి

ఇటిని కలవండి

రాజీవ్ గృహకల్ప పథకం కింద నిర్మించే అపార్టుమెంట్ల బాధ్యతలను హౌసింగ్ బోర్డు ఇఇ చూస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఎటువంటి సమాచారమైనా ఇఇ వద్దనే వుంటుంది. మా వద్ద ఏం సమాచారం లేదు. పత్రికల వారిని నన్ను ఎందుకు కలవమని ఇఇ చెబుతున్నారో అర్థం కావడం లేదు.

– కరుణ చంద్రబాబు, కమిషనర్, నెల్లూరు కార్పొరేషన్

సినిమా సమీక్ష
అల్లూరు రహీం

లక్ష్మీకళ్యాణం దరిద్రం

విజయం కోసం పరితపిస్తున్న దర్శకుడు తేజ తాను కసితో రూపొందించినట్లు చెప్పుకొన్న 'లక్ష్మీకళ్యాణం' చిత్రం ఎవరి మీద కసితో రూపొందించాడన్న ధర్మసందేహం ఈ చిత్రం చూసిన వారందరికీ కలుగుతుంది. తేజ గతంలో తీసిన సినిమాల్లోని సన్నివేశాల సమాహారమే లక్ష్మీకళ్యాణం. సరిగ్గా నటించలేదని హీరోయిన్లను సెట్ మీద చావగొట్టే తేజ ఈ సినిమాను సరిగ్గా తీయనందుకు ప్రేక్షకులు, దర్శకుడ్ని కొట్టలేక పోయినా, అవజయాన్ని మాత్రం కానుకగా ఇచ్చారు. చిత్రం ఆద్యంతం సాగతీతే. హీరోను ఎదురులేని మనిషిగా దర్శకుడు ముందు చూపుతాడు. ఆ తర్వాత ఈ పాత్రను హీనం చేశాడు. విశ్రాంతి తర్వాత విలన్, హీరోగా కనపడతాడు. ఎదురులేని హీరోను చివరి సన్నివేశంలో ఎద్దు గెలిపించి కళ్యాణం చేస్తే, విలన్‌ను కుక్కలు కరిచి చంపేస్తాయి. హీరో టెంకాయ కొట్టి అగ్గిపుల్ల వెలిగిస్తే భూమ్మీద 'లక్ష్మీ' అనే పేరు కనపడడంతో పాటు కిరోసిన్‌తో తీసిన పాడులు కనిపిస్తుంటాయి. ఈ సినిమా తీయడంలో తేజ గందరగోళానికి లోనయినట్లుంది. రెండు సన్నివేశాల్లో సీనియర్ హాస్యనటుడు సుధాకర్ నోరు తెరవకుండా జూనియర్ ఆర్టిస్ట్ మాదిరి కనపడతాడు. చిత్రం చివరన 'లక్ష్మీ కళ్యాణం' చూపకుండానే ముగించడంతో ప్రేక్షకులు ముక్కున వేలేసుకొంటారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం తేజనే కాబట్టి అపజయపు ఖ్యాతి కూడా ఆయనకే ఇవ్వొద్దాం. వరుసూరి బ్రదర్స్ వ్రాసిన మాటల్లో సూర్యోదయాన్ని, దమ్మున్న వాళ్లను ఆపలేరు. ఉంచుకున్నది ఊర గాయలాంటిది... భార్య ముట్టిలాంటిది. ఊరు బాగుండాలని కోరుకొనే వాడు కమ్యూనిస్ట్ – ఆలోచింప జేస్తాయి. చాలా రోజుల తర్వాత లక్ష్మీ కళ్యాణం చిత్రానికి సంగీతం సమకూర్చిన ఆర్పీ పట్నాయక్ బావ...బావ పన్నీరు, అవ్వ.. అవ్వ, అలిగావా చిట్టిచిలక పాటలకు మంచి సంగీతమే ఇచ్చాడు. అయితే సినిమాకు బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ మాత్రం మణిశర్మ సమకూర్చినా ప్రత్యేక కనపడలేదు. మదనపల్లి పరిసర ప్రాంతాల్లో చక్కని అందాలు దాగున్నాయని ఈ చిత్రం ద్వారా కెమెరామెన్ ఆర్.ఎ.కృష్ణ చూపగలిగాడు.



లక్ష్మీకళ్యాణంలో కళ్యాణరామ్, కాజల్

చిత్ర కథలోనికి వెళ్తే కొండపల్లి, రాయవరం గ్రామాల మధ్య గొడవలతో శివాలయం మూతపడి వుంటుంది. ఇక్కడ శివరాత్రి నాడు పూజ చేయబోయిన పూజారి (జెవి రమణమూర్తి)ని కొండపల్లి మోతుబరి నరికి చంపుతాడు. రాయవరం సర్పంచ్ చెంచురామయ్య (శాయాజీషిండే) మేనల్లుడు రాము (కళ్యాణ్)కు మరదలు లక్ష్మీ (కాజల్) అంటే పంచప్రాణాలు. వీరిద్దరూ ప్రేమించుకుంటూ... చెట్టు, పుట్టల్లో తిరుగుతూ సంతల్లో పాటలు పాడుకొంటుంటారు. ఈ సమయంలో మలేషియా నుంచి వచ్చిన మదన్ (హర్షవర్ధన్)కిచ్చి లక్ష్మీకి పెళ్లి చేయాలను కొంటాడు చెంచురామయ్య. ఓ రోజు తమ గ్రామయువతి పారిజాతం (సుహాసిని) కోసం వచ్చిన బుజ్జి (శ్రీనివాసరెడ్డి) పనిపట్టను కొండపల్లి మోతుబరి కుమారుడు గిరిధర్ (అజయ్) కాలేజీకి వెళ్తాడు. అక్కడ లక్ష్మీని చూసి మనసు పారేసుకొని, అడ్డమనుకొన్న తన భార్యను చంపేస్తాడు. వెనువెంటనే చెంచురామయ్యతో ఒక ఒప్పందానికి వస్తాడు. లక్ష్మీని చేజిక్కించుకొనే క్రమంలో భాగంగా ఎడ్లబండ్ల పందానికి సై అంటాడు రాము. కాని రాము స్నేహితుని సాయంతో వెన్నుపోటు పొడిచి గిరిధర్ పోటీకి రాకుండా చూస్తాడు. దీంతో ముందు చేసుకొన్న ఒప్పందం మేరకు గిరిధర్‌తో లక్ష్మీ కళ్యాణానికి ఏర్పాట్లు మొదలవుతాయి. తానిచ్చిన మాటకు కట్టుబడి రాము, లక్ష్మీ కళ్యాణపు ఏర్పాట్లలో గొడ్డు చాకిరి చేస్తూ చివరి సన్నివేశంలో వాస్తవాలు తెలుసుకొంటాడు. లక్ష్మీని పెళ్లి చేసుకోను ముందుకు రావడంతో ఆమె ఒప్పుకోక మళ్లీ ఎడ్లబండ్ల పోటీలు పెట్టి అంతిమ విజేత రాము అక్కున చేరడంతో చిత్రం ముగుస్తుంది.

హీరో కళ్యాణరామ్ గతంలో యాక్షన్ చిత్రాలు చేసినా గ్రామీణ యువకునిగా లక్ష్మీ కళ్యాణంలో చక్కగా నటించాడు. బాలీవుడ్ నుంచి వచ్చిన హీరోయిన్ కాజల్‌ను తెలుగమ్మాయిలా కన్పింప జేయడంలో తేజ కష్టపడ్డాడు. వీహారి శాయాజీషిండే తానే తన పాత్రకు దబ్బింగ్ చెప్పినా తెలుగును ఖూనీ చేసిన వైనం బాధ పెడుతుంది.



అందాల విందుకు ఉపవాసం మందు

హిందీ సినిమాల్లో సెక్సీ స్టార్‌గా గుర్తింపు పొందిన బిపాసబసు, తాజాగా ఇంటర్నేషనల్ మెన్స్ మ్యాగజైన్ 'మాగ్జిమ్' కవర్ పేజీపై కనపడి వార్తల్లోని వ్యక్తి య్యింది. ధూమ్-2 చిత్రంలో బికినీ ధరించి ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులను ఆశ్చర్యానికి లోను చేసిన బిపాస తన శరీరాన్ని మరింత ఫిట్‌గా వుంచుకునేందుకు ప్రయత్నిస్తోంది. ధూమ్-2లో బికినీలో సెక్సీగా కనిపించడం కోసం మూడు రోజుల పాటు ఎటువంటి ఆహారం తీసుకోకుండా కేవలం అరేంజెస్ మాత్రమే తీసుకొందట. బికినీలో కనిపించాలంటే కాస్త సిగ్గుగా అనిపించినప్పటికీ షూటింగ్‌లో ఆమెను ప్రోత్సహించేందుకు మిగతా అమ్మాయిలంతా బికినీలే వేసుకున్నారట. వారిచ్చిన స్ఫూర్తితోనే ఆ సీన్‌లో బికినీ భామగా అద్భుతంగా కనిపించానంటుంది. మాగ్జిమ్ కవర్ పేజీపై బిపాసను చూసిన వారంతా మెరుపుతీగ మాదిరి వుందంటున్నారు. ఆమెకు హాలీవుడ్ అవకాశాలు ఖాయమంటున్నారు. ఇదే, జరిగితే బిపాస జాతక చక్రం తిరిగినట్టేనని చెప్పాలి.

అబ్బా! "మలైకా"జా



మలైకా అరోరా ఇటు నటిగా అటు మోడలింగ్ రంగంలో టాప్ ఇండియన్ మోడల్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకొంది. పెళ్లి చేసుకొన్నా, బిడ్డకు తల్లి అయినా మలైకా అరోరాకు మోడల్‌గా డిమాండ్ ఏ మాత్రం తగ్గలేదు. అయితే మలైకా ఆరోరా చెల్లి అమృతా అరోరా అందంలోనూ, అందాల్ని ఆరబోయడంలోనూ అక్క కంటే ఏడాకులు ఎక్కువే చదివింది. అయినా అక్కలా బిజీ కాలేకపోయింది. సినిమాల్లోనూ, మోడలింగ్‌లోనూ అమృతాకు రావాల్సినంత గుర్తింపు రాలేదు. అక్కలో వున్న ప్లస్ పాయింట్లు ఏమిటో తనలో వున్న మైనస్‌లు ఏమిటో అర్థం కాలేదంటుంది ఈ చెల్లలు.

నేను మారానంటే నమ్మరే

విలక్షణ నటుడు ప్రకాష్‌రాజ్ తెలుగు పరిశ్రమలోని అగ్ర హీరోలతో పెట్టుకొన్న తగువు అతని సినిమాలు తగ్గేలా చేసిందనేది నిజం. ఈ విషయమై ప్రకాష్‌రాజ్ మాట్లాడుతూ అహంకారం లేని మనిషి వుండడు. ఎంతటి వారికైనా ఇగో ఏదో ఒక దశలో వస్తూంది. ఇది ఆవహించినప్పుడు మాత్రం పసిగట్టి దాన్ని దూరంగా తరిమేయాలి. బొమ్మరిల్లు సినిమా ఆర్నెల్ల ముందు నాలోనూ అహంకారం చోటు చేసుకొంది. ఆ సమయంలో నా గూర్చి కొందరు కొన్ని రకాలుగా మాట్లాడుకొనే వారనే విషయాన్ని మిత్రుల ద్వారా తెలుసుకున్నాను. లోపాలను సవరించుకొన్నాను. దీంతో విమర్శలు ఆగాయి. నిజానికి అహంకారానికి, ఆత్మవిశ్వాసానికి ఎంతో తేడా వుండదు. కేవలం ఉల్లిపొరంతే అంటూ చెప్పాడు ప్రకాష్‌రాజ్.



అబ్బా! ఏమి ముద్దు

బాలీవుడ్ ఏంజిల్‌గా యువత పిల్చుకొనే రైమాసేన్ మిగతా కుర్ర హీరోయిన్లను అధిగమించి తక్కువ కాలంలోనే 20 చిత్రాల్లో నటించింది. ఈ చిత్రాల్లో గాడ్‌మదర్, చోకర్‌బాలి, పరిణిత ఆమెకు మంచిపేరు తెచ్చి పెట్టాయి. హనీమూన్ ట్రావెల్స్ ప్రయివేట్ లిమిటెడ్ పేరుతో తీస్తున్న చిత్రంలో పల్లెటూరి బెంగాలీ అమ్మాయిగా నటిస్తున్నట్లు రైమా చెప్పింది. ఈ చిత్రంలో హీరో మీనన్ సన్నివేశాల్లో ఎలా నటించాలో చెప్పేవాడు. బెంగాలీ యాసలో మాట్లాడే తీరు నేర్పించాడు. ఈ సినిమాలో ఓ హనీమూన్ సన్ని వేశం వుంది. ఇక్కడే మేమిద్దరం ముద్దు మధురమైన ముద్దు పెట్టుకొంటాం. దంపతుల మధ్య ముద్దు సహజమే కదా. వర్షంలో తడుస్తూ కొన్ని సన్ని వేశాలు సినిమాలో నటిస్తున్నట్లుగా అనిపించలేదు. అంతమాత్రంగా నేను ప్రేమలో పడలేదండోయ్ అంటుంది రైమాసేన్. నమ్ముదామా?

యువ హీరోల కారత

తెలుగు పరిశ్రమను యువ హీరోల కొరత వెన్నాడుతుంది. మంచి సినిమా తీద్దామంటే సరైన సత్తా వున్న యువ హీరో ఒక్కరూ కనపడడం లేదని దర్శకులు బాహాటంగా వ్యాఖ్యానిస్తున్నారు. మహేష్‌బాబు, ఎన్టీఆర్, అల్లు అర్జున్ మినహా యువ హీరోలెవరూ ప్రేక్షకులను సరిగా ఆకట్టుకోవడం లేదు.


నటనతోనే గుర్తింపు

సూపర్ ఫేం ఆయేషా టకియాను అందరూ అందాల బొమ్మగా చూశారే తప్ప, ఆమెలోని నటి బయటపడేలా పాత్రలివ్వలేదు. తెలుగు చిత్రాల్లో పూర్తిగా అవకాశాలు లేకుండా పోవడంతో హిందీలో 'డోర్' సినిమాలో ఆయేషా నటించింది. చక్కని అభినయంతో అందర్నీ ఆకట్టు



కొంది. ఈ సినిమా ఆమెకు ఒక అపురూప అవకాశాన్ని తెచ్చి పెట్టింది. డోర్‌లో ఆయేషా 'వటనను చూసిన అమీర్‌ఖాన్ తన తదుపరి చిత్రంలో ఆమెకు అవకాశమిచ్చాడు. పరిశ్రమలో అవకాశాలు లేక పెళ్లి చేసుకోవాలన్న నిర్ణయానికొచ్చిన ఆయేషా కొత్తగా వచ్చిన అవకాశాలతో ఆలోచనలో పడింది.

అయ్యో! మల్లికా



ఎంతటి వారికైనా రోజులు కాస్త అటు ఇటూ అవుతాయంటుంటారు. ఇటువంటి పరిస్థితిలోనే వుంది సెక్సీస్టార్ మల్లికాషెరావత్. తానెంతగానో ఆశలు పెట్టుకున్న మణిరత్నం 'గురు' చిత్రంలోని ఐటమ్ సాంగ్ వల్ల రావాల్సిన పేరు రాలేదు. దీనితో చెప్పలేనంత బాధననుభవిస్తుంది. అయితే పారితోషికం మాత్రం తగ్గించడం లేదు. అప్పటికి వెల్‌కం చిత్రాన్ని తీస్తున్న నిర్మాత ఆమె కోరినంత ఇవ్వడానికి సిద్ధపడ్డా పాత్ర చిన్నదిగా వుందని అలిగిందట. హీరో అక్షయ్‌ఖన్నా, కత్రినా కైఫ్ కన్నా తన పాత్ర పెంచమని మల్లిక హఠం పట్టినా నిర్మాత, దర్శకులు కనికరం చూపలేదట. దీంతో భవిష్యత్తులో తాను నటించే ఏదో ఒక చిత్రం హిట్ అవుతుందని అప్పుడు ఇబ్బంది పెట్టిన వారి పని పడతానంటుంది.




పెళ్లి కలల్లో ఓ పిల్ల

జాతీయ స్థాయిలో ఉత్తమ నటి అవార్డు పొందిన మీరాజాస్మిన్‌కు తెలుగులో ఇంతవరకు నటిగా నిరూపించుకొనే మంచి పాత్రలే దొరకలేదనాలి. దీనికితోడు ఆమె పెళ్లి చేసుకోబోతున్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. కాని ఈ విషయమై ఇటీవల హైదరాబాద్‌కు వచ్చిన ఆమెనడిగితే పెద్ద ఉత్సవం జరిగినంత గొప్పగా నా పెళ్లి జరగాలి. ఆకాశమంత పందిరి, భూదేవంత పీటలేసి వారం రోజులపాటు వండిన వాళ్లు వండుతుంటే అలుపూసొలుపూ లేకుండా వడ్డించేవారు వడ్డిస్తుండాలి. సినిమాల్లో వున్న వ్యక్తిని అస్సలు చేసుకోను. నా మనసు కూడా నా వరుడు సినిమా వాడు కాదంటుంది. పొరపాటున కూడా రహస్యంగా పెళ్లి చేసుకోనంటుంది మీరా జాస్మిన్.

ఓ హీరో ప్రేమకథ

పందెంకోడి చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకొన్న హీరో విశాల్ తెలుగు కుర్రాడు. కాని తమిళంలో హీరోగా రాణిస్తున్నాడు. ఇటీవల హైదరాబాద్ వచ్చిన విశాల్ వద్ద ప్రేమ విషయమై ప్రస్తావిస్తే; ప్రతి ప్రాణికీ కావాల్సింది ప్రేమ. గాలి, నీరు ఎంత అవసరమో... ప్రేమ కూడా అంతే అవసరం. నేను చెన్నైలయోలా కాలేజీలో చదువుతున్నప్పుడు ఓ అమ్మాయిని కలిశాను. నాకు చాలా నచ్చింది. ఆ అమ్మాయికి మూడు ముళ్లేసి ఏడడుగులు నడుద్దామనుకున్నా కానీ... నేను అనుకున్నవి ఏమీ జరగలేదు. కానీ... ఆమెను మర్చిపోలేదు. మర్చి పోలేను కూడా. ఆమెను తలచుకొంటే గుండె కింద తడి కనిపిస్తుందని చెప్పుకొచ్చారు.

పాపం స్నేహా మౌనరాగం



నటి సౌందర్య మరణించాక స్నేహ ఆమె స్థానాన్ని భర్తీ చేస్తుందని భావించినా అది సాధ్యపడలేదు. దీనికి కారణం నేటి తారల మాదిరిగా గ్లామర్‌ను కాకుండా స్నేహ నటనను నమ్ముకోవడమే. ఫిబ్రవరి నెలలో స్నేహ నటించిన మహారథి, మధుమాసం చిత్రాలు విడుదలైనా అవి బాక్సాఫీసు వద్ద ఘోరంగా విఫలమయ్యాయి. మధుమాసం తర్వాత ఆమె మరే తెలుగు సినిమాకు సంతకం చేయక పోవడం ఆశ్చర్యమనిపిస్తుంది. స్నేహ గతంలో నటించిన ప్రియమైన నీకు, హనుమాన్ జంక్షన్, వెంకీ, రాధాగోపాళం, శ్రీరామదాసు చిత్రాలు మంచి పేరు తెచ్చి పెట్టాయి. రాధాగోపాళం, శ్రీరామదాసు చిత్రాల్లో స్నేహ నటనను చూసిన వారంతా తెలుగు తెరకు సౌందర్య లభించిందన్నారు. ఆ తర్వాత ఆమె నటించిన మనసు పలికే మౌనరాగం నుంచి వెన్నాడిన వరుస అపజయాలు స్నేహను బాధ పెట్టాయి. తెలుగు హీరోయిన్ జీవితకాలం బాగా తగ్గిపోయిన నేటి పరిస్థితుల్లో గ్లామర్‌ను కురిపించే తారల వైపే హీరోలు, దర్శక నిర్మాతలు మొగ్గు చూపుతుండడంతో స్నేహకు తెలుగు సినిమాల్లో అవకాశాలు లేకుండా పోయాయంటున్నారు. ఈ పరిణామాలతో స్నేహ మారుతుందా... గమ్ముగుండి పోతుందా అనేది తెలియాలంటే కొద్దికాలం వేచి చూడాల్సిందే!

ఆర్థిక మండళ్లు అభివృద్ధి బాట పట్టిస్తాయా...



మాంబట్టులోని అపాచి బూట్ల ఫ్యాక్టరీ ముంగిట సందడి

మోళ్లు మిగులుస్తాయా?

జిల్లాలో ఆర్థిక మండళ్లు (ఎస్ఇజడ్‌లు) పేరిట పారిశ్రామీకరణ మొదలయ్యింది. తడ మండలం మాంబట్టులో అపాచి బూట్ల కంపెనీ ఉత్పత్తి కూడా ప్రారంభించింది. కాని ముందుగా ఇచ్చిన స్థానికులకే ఉద్యోగాల వాగ్దానం బూట్లలో కలిసిపోయింది. మేనకూరు, చింతవరం గ్రామాల్లో టెక్స్‌టైల్స్ పార్కుల నిర్మాణం కోసం సేకరించిన భూములకు తగినంత నష్టపరిహారం అందించలేదని రైతులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేస్తున్న సమీప గ్రామాల్లో భూములు కోల్పోయిన రైతు కుటుంబాల్లో ప్రతి ఒక్కరికి ఆయా పరిశ్రమల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అధికారులు ముందుగా ప్రకటించారు. అధికారులు చేసిన ప్రకటనతో సంతృప్తి చెందిన గ్రామాల రైతులు భూములు ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. అయితే భూసేకరణ జరిగిన తర్వాత నష్టపరిహారం ముందుగా ప్రకటించిన విధంగా కాకుండా తగ్గించి ఇస్తామనడాన్ని రైతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. జిల్లాలో తడ మండలంలో అపాచి బూట్ల తయారీ ఫ్యాక్టరీకి మాంబట్టు గ్రామ పరిధిలో 350 ఎకరాలు, నాయుడుపేట మండలం మేనకూరు పరిధిలో 6700 ఎకరాలు, చిల్లకూరు మండలం చింతవరం - కొత్తపాళెం పరిధిలో 750 ఎకరాల భూములు పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రభుత్వం అప్పగించింది.



ఈ పచ్చటి పొలాలే కాబోయే పారిశ్రామికవాడలు

అపాచి బూట్ల పరిశ్రమ ఇటీవల ఉత్పత్తిని ప్రారంభించగా, మేనకూరు, చింతవరం గ్రామాల్లోని పారిశ్రామిక వాడల పనులు ఇంకా ప్రారంభం కాలేదు. అపాచి కంపెనీలో తొలుత ప్రకటించిన విధంగా కాకుండా బయట ప్రాంతాలకు చెందిన వారికే ఎక్కువ మందికి ఉద్యోగాలు ఇచ్చారు. మాంబట్టు, కాదలూరు,. ఎన్ఎం కండ్రిగ, కొండూరు తదితర గ్రామాల్లోని యువకులను ఉద్యోగాల్లోకి తీసుకోక పోవడంతో ప్రజా ప్రతినిధులు, అధికారుల పనితీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అపాచి కంపెనీకి ఇచ్చిన 350 ఎకరాల్లో 80 ఎకరాలు దేవాదాయ శాఖ భూములు కాగా, మిగిలిన భూములు మాంబట్టు గ్రామనత్తానికి చెందినవే. ఈ గ్రామనత్తం భూములతో పాటు అదనంగా గ్రామ శ్మశానంకు చెందిన 13 సెంట్లు కూడా అపాచికి ప్రభుత్వం స్వాధీనం చేసింది. శ్మశానం భూమికి బదులుగ్రామ సమీపంలోనే శ్మశానంకోసం భూమిని కేటాయిస్తామని చెప్పిన అధికారులు, అపాచి కంపెనీ ప్రతినిధులు ఇంతవరకు ఈ విషయాన్ని పట్టించుకోలేదు.

ఉద్యోగాలివ్వడం లేదు



ఈదూరు పుల్లయ్య, పెదమాంబట్టు

మా గ్రామంలో అపాచి బూట్ల కంపెనీ ఏర్పాటు చేసే ముందు ప్రతి కుటుంబంలో ఒకరికి కంపెనీలో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. కంపెనీ పనులు ప్రారంభించినా వయస్సు తక్కువ వున్న వారికే ఉద్యోగాలిస్తామని అంటున్నారు. ఇది ఎంతవరకు న్యాయం? అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు.

అపాచి పరిశ్రమ ఏర్పాటుతో ఉద్యోగావకాశాలు వస్తాయని ఆశించిన యువకులకు చివరికి నిరాశే మిగిలింది. ఉద్యోగం ఇచ్చేందుకు కంపెనీ 18-25 సంవత్సరాల మధ్య వయస్సు వుండాలని కఠిన నిబంధన విధించడంతో 25 ఏళ్లు దాటిన వారంతా దిక్కుతోచక రాజకీయ నాయకులను ఆశ్రయిస్తున్నారు. తొలుత పరిశ్రమలో 30వేల మందికి ఉద్యోగాలు ఇస్తామని కంపెనీ ప్రతినిధులు ప్రకటించారు. కంపెనీలో ఉత్పత్తి ప్రారంభించినా ఇంతవరకు 1308 మందికి మాత్రమే ఉద్యోగాలు ఇవ్వగలిగింది.

350 ఎకరాల్లో, 350 కోట్లతో ప్రారంభించిన అపాచి బూట్ల కంపెనీ మరో నాలుగేళ్లు ఉత్పత్తి చేస్తుంది. ప్రతిరోజూ 500 జతల బూట్లు లక్ష్యంగా ఇక్కడ పనిచేస్తున్నారు. ఈ లెక్కన ఇక్కడ 10వేల మందికే ఉపాధి అవకాశాలు లభించే అవకాశం వుంది. ఈ 10వేల మందిని కూడా బయట ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకునే అవకాశాలు వున్నాయని ఇక్కడి ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

అపాచి పరిస్థితి ఇలా వుంటే మేనకూరులో టెక్స్‌టైల్ పార్కు నిర్మాణం కోసం సేకరించిన భూములు, చింతవరం గ్రామ పరిధిలో సేకరించిన భూములు కోల్పోయిన రైతుల పరిస్థితి మరో విధంగా వుంది. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనకూరు వద్ద టెక్స్‌టైల్ పార్కు నిర్మాణం కోసం సుమారు 6700 ఎకరాల భూములు సేకరించింది. చింతవరం - కొత్తపాళెం గ్రామాల పరిధిలోని 750 ఎకరాల భూములు సేకరించి మరో టెక్స్‌టైల్ పార్కు స్థాపించేందుకు శ్రీలంకకు చెందిన మాస్ హోల్డింగ్ లిమిటెడ్ కంపెనీ ముందుకు రావడం, దీనికి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జనవరి 16తేది శంకుస్థాపన కూడా చేయడం జరిగింది.

మేనకూరులో సేకరించిన 6700 ఎకరాల్లో 100 ఎకరాలు ప్రభుత్వ భూమి కాగా మిగిలిన భూములన్నీ కూడా ఎస్సీ, ఎస్టీ, బిసి కులాలకు చెందిన వారివి. వీటిలో సెటిల్‌మెంటు పట్టా భూములకు ఎకరాకు 2లక్షల 25వేలు నష్టపరిహారంగా పంపిణీ చేశారు. అసైన్‌మెంటు భూములకు మాత్రం నష్టపరిహారం చెల్లించేది లేదని అధికారులు వారికి వెంకటగిరిరోడ్డు ప్రక్కన ఒక్కొక్కరికి 25 సెంట్లు భూమి కూడా ఇస్తామని అధికారులు ప్రకటించారు. భూములు తీసుకుని యేడాది కావస్తున్నా నష్టపరిహారం చెల్లించడం గాని, తిరిగి వేరే ప్రాంతంలో భూమి పంపిణీ చేసే విషయమై ప్రతిపాదనలు అధికారులు ఇంతవరకు తయారు చేయలేదు.



మేనకూరు టెక్స్‌టైల్స్ పార్కు ప్రతిపాదిత స్థలం

చింతవరం - కొత్తపాళెం గ్రామాల పరిధిలో మాస్ హోల్డింగ్ సంస్థ నిర్మించనున్న అప్పెరల్ టెక్స్‌టైల్ పార్కుకు స్వచ్ఛందంగా భూములు అప్పగించిన రైతులు నాలుక కరుచుకుంటున్నారు. ముందుగా ప్రకటించిన విధంగా సాగులో లేని భూములను సాగులో వున్నట్లు, సాగులో వున్న భూములను సాగులో లేనట్లు అధికారులు రికార్డుల్లో నమోదు చేయడంతో రైతులు నష్టపోతున్నారు. టెక్స్‌టైల్ పార్కు నిర్మాణం కోసం సేకరించిన భూములు ప్రభుత్వం 1970 సంవత్సరంలో పేద ప్రజలకు పంపిణీ చేసినవే. పంపిణీ చేసిన భూములలో పుట్టలు, చెట్లు వున్నప్పటికీ వాటిని తొలగించి నీటి వసతి కోసం బోర్లు, మోటార్లు రైతులు ఏర్పాటు చేసుకున్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన భూములను సాగులోకి తెచ్చేందుకు ఎకరాకు లక్ష రూపాయలు వ్యయం చేశామని ఇక్కడి రైతులు చెప్పారు.

25 ఏళ్లు కష్టపడి సాగులోకి తెచ్చిన భూములను నేడు టెక్స్‌టైల్ పార్కు నిర్మాణం కోసం

కొరవ 14వ పేజీలో

ఎమ్మెల్యే పట్టించుకోలేదు



మా గ్రామంలో అపాచి బూట్ల కంపెనీ ఏర్పాటు చేసేందుకు భూములు ఇవ్వమని చెప్పిన సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం ఇప్పుడు మాగురించి ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. గ్రామంలో చదువుకున్న యువకులకు కంపెనీలో వుద్యోగాలు ఇప్పించమని అనేక దఫాలు అడిగాం. బయట ప్రాంతాలకు చెందిన వారికి ఉద్యోగాలు ఇప్పించడానికి ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నాడు. వయసుతో సంబంధం లేకుండా 18-35 సంవత్సరాలలోపు వారందరికీ ఉద్యోగాలు ఇప్పించే విధంగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి.

- తొగుడు గురవయ్య, మాంబట్టు

సర్వే సక్రమంగా జరగలేదు



చింతవరం - కొత్తపాళెం గ్రామ సమీపంలో టెక్స్‌టైల్ పార్కు నిర్మాణం కోసం తీసుకున్న భూములను రెవెన్యూ అధికారులు సక్రమంగా సర్వే చేయలేదు. దీంతో రైతుల మధ్య గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. 25 సంవత్సరాలు కష్టపడి సాగులోకి తెచ్చిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటువల్ల సమీప గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతాయన్న ఆశతో భూములిచ్చాం. అయితే అధికారులు సర్వే పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారు. జిల్లా కలెక్టర్ శ్రీక్యం చేసుకుని తిరిగి సర్వే చేయించాలి.

- మారాని సుందరయ్య, కొత్తపాళెం

ధిక్కరిస్తున్న ఎమ్మెల్యేలు

మొదటి పేజీ కొరవ

దాయనకు ఈ టిక్కెట్ ఇచ్చాడు ముఖ్యమంత్రి. అయితే ప్రభాకరరెడ్డికి ఇది ఇష్టం లేదు. టిక్కెట్ ప్రకటనకు ముందే, ఆరేడుగురు ఎమ్మెల్యేలను పోగేసుకుని ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి అభ్యంతరం చెప్పాడు. ఆ బృందంలో కేంద్రమంత్రి పనబాక లక్ష్మి కూడా వుంది. వీరందరి లక్ష్యం ఒక్కటే – జిల్లా రాజకీయాలలో నేదురుమల్లి జనార్దనరెడ్డి ప్రభావాన్ని పలుకుబడిని అంతం చేయడం. పనబాక లక్ష్మి అయితే రేపటి ఎన్నికల సమయానికి నెల్లూరు జిల్లాలో ఎవరికి ఏ టిక్కెట్ కావాలన్నా తన కాళ్ల దగ్గరకు రాక తప్పదన్న ఊహల్లో విహరిస్తున్నారు. విచిత్రం ఏమిటంటే వీరందరికీ రాజకీయ భిక్ష పెట్టిన వాడు జనార్దన రెడ్డి కావడం. అన్నం పెట్టిన చేతిని తెగనరకడం తెలివైన రాజకీయ గుణం అనికదా ఇప్పటి భావన. అయితే అందరూ అంత కృతజ్ఞతారాహిత్యంగా వుండలేరు కదా? వీరెంత గోల చేసినా పట్టించుకోకుండా సివి శేషారెడ్డికి టిక్కెట్ ఇచ్చాడు ముఖ్యమంత్రి.

ఆ దశలో కూడా ప్రభాకరరెడ్డి తన వ్యతిరేకత మానలేదు. ఆనం సోదరులు ఆయనకు వత్తాసు పలకడమూ ఆపలేదు. పార్టీ నిర్ణయాన్ని నిర్వీర్య పరచడానికి తిరుగుబాటు అభ్యర్థులను రంగంలోకి తెచ్చారు వీరు. ప్రభాకరరెడ్డి ఆప్త మిత్రుడైన కొండా చంద్రమోహన రెడ్డి చేత నామినేషన్ వేయించారు. మరొక ప్రక్క ఆత్మకూరు ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు, తన స్వంత కారణాలతో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బి.సుందరరామరెడ్డి కుమారుడు రాఘవేంద్ర రెడ్డి చేత నామినేషన్ వేయించాడు. ఆత్మకూరు నియోజక వర్గానికి తాను ఎమ్మెల్యే అయినప్పటికీ కలెక్టర్ తనకు కనీసపాటి గౌరవం ఇవ్వడం లేదని; ఆనం రామనారాయణరెడ్డి పెత్తనం చేస్తున్నాడని; ఎన్నిసార్లు ఎందరికి మొరపెట్టుకున్నా ఫలితం రావడం లేదనే అక్కసుతో ఈ తిరుగుబాటు తలపెట్టారాయన. ముఖ్యమంత్రి తనను పిలిచి, తన ఆవేదన విని, సమస్య పరిష్కరిస్తే, రాఘవేంద్ర రెడ్డి చేత ఉపసంహరింప చేయాలన్నది ఆయన ఆలోచన.

అయితే, నామినేషన్లు వేసిన క్షణం నుంచి రాఘవేంద్ర కొమ్మిని వదలి, ఆనం వివేకానందరెడ్డి ఆశ్రయంలో చేరిపోయాడు. మరొక ప్రక్క తెలుగుదేశం పార్టీతో కూడా బేరాలు కుదుర్చుకున్నాడు. దానితో ఎందరు ఎన్ని రకాలుగా చెప్పినా ఉపసంహరణకు ఇష్టపడలేదు. ఒత్తిడి తెస్తారని భయపడి విత్‌డ్రాయల్స్ సమయం ముగిసేవరకు ఎవరికీ కన్పడకుండా బెంగుళూరులో దాక్కొన్నాడు.

పరిస్థితి చేయి దాటి పోతుందని ముఖ్యమంత్రి వైఎస్ స్వయంగా రంగంలోకి దిగి, అటు ఆదాల, ఆనం సోదరులకు; ఇటు కొమ్మి, డాక్టర్ సుందర రామరెడ్డికి పలుమార్లు విజ్ఞప్తి చేశారు, తిరుగుబాటు అభ్యర్థులను ప్రక్కకు తప్పించమని. కానీ విచిత్రంగా ఎవరూ ముఖ్యమంత్రి మాట లక్ష్య పెట్టలేదు. ఆదాల ప్రభాకరరెడ్డి, ఇది తనకు సంబంధించిన విషయం కాదని, కొండా చంద్రమోహనరెడ్డి చేత జెకె రెడ్డి నామినేషన్ వేయించాడని, చెప్పి తప్పించుకోచూశాడు. ఆనం సోదరులు కూడా అటువంటి సమాధానాలే ఇచ్చారు. ఒకరికి ఏడుగురు ఎమ్మెల్యేలు కలిసి వెళ్లి చెప్పినా తమ మాట విననప్పుడు, ముఖ్యమంత్రి మాట మాత్రం తామెందుకు వినాలన్నది వీరి వుద్దేశం. సివి శేషారెడ్డిని ఓడించకుండా ఆపడం ఎవరితరమూ కాదని భీషణ ప్రతిజ్ఞలు చేశాయి ఆనం, ఆదాల వర్గాలు. ఆ మాటలన్నీ చెవికి చేరడంతో ముఖ్యమంత్రికి కోపం నషాళానికి అంటింది. శేషారెడ్డి గెలవకుండా ఎట్లా అడ్డుకొంటారో చూస్తానని ఆయన కూడా అంతే కఠిన వైఖరి అవలంభించాడు.

ముఖ్యమంత్రితో ఇబ్బంది తప్పదని అర్థం కావడంతో, ప్రభాకరరెడ్డి తెలివిగా రాఘవేంద్రరెడ్డితో ఒక ఒప్పందానికి వచ్చి, తన మిత్రుడు కొండా చంద్రమోహనరెడ్డి చేత ఉపసంహరింప చేశాడు. గడువు ముగిసే చివరి నిమిషం వరకు ఇందుకోసం వేచి చూశారాయన. అయితే ఈ రాజకీయ ఎత్తులు, జిత్తులు తెలుసుకోలేని అమాయకుడేమీ కాదు ముఖ్యమంత్రి. ఆదాల ప్రభాకరరెడ్డి, ఆనం సోదరులిరువురినీ పిలిచి, గట్టిగా చీవాట్లు పెట్టడమే కాకుండా, సివి శేషారెడ్డి ఏ కారణంతో ఓడిపోయినా మీదే బాధ్యత అని హెచ్చరిక కూడా చేశాడు.

ఇదీ, శాసనమండలి స్థానిక సంస్థల నియోజక వర్గం రాజకీయ నాటకం ప్రథమాంకం. సివి శేషారెడ్డి గెలుస్తాడా, ఓడిపోతాడా అన్నది సమస్యే కాదిప్పుడు. ఆయన ఎట్లా గెలుస్తాడో చూస్తామని భీషణ ప్రతిజ్ఞలు చేసిన ఆదాల, ఆనం వర్గాలు ఎట్లా వ్యవహరించబోతాయి అన్నది మాత్రమే ప్రశ్న. తిరుగుబాటు నామినేషన్ల విషయంలో ముఖ్యమంత్రి మాట ఖాతరు చేయలేదు వీరు. రాఘవేంద్ర రెడ్డికి ధైర్యం చెప్పింది వీరే. ముఖ్యమంత్రి వారిస్తున్నా, రాఘవేంద్రతో మంతనాలు కొనసాగించారు. ఎన్నో హామీలు ఇచ్చి రంగంలో నిలబెట్టారు. ఇప్పుడు కూడా అదే రీతిలో వ్యవహరిస్తారా, లేక వర్ధతి మార్చుకొంటారా అన్నది వేచి చూడాలి.

తిరుగుబాటు అభ్యర్థి రాఘవేంద్రకు తెలుగుదేశం పార్టీ మద్దతు ప్రకటిస్తున్నది. జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డితో రాఘవేంద్రకు ఒప్పందం కూడా కుదిరినట్లుంది. తమ పార్టీ తరపున ఎటూ అభ్యర్థి లేడు కాబట్టి, స్వతంత్రుడికి మద్దతు ఇచ్చినందువల్ల తెలుగుదేశానికి వచ్చే నష్టం ఏమీ లేదు.

అయితే గెలుపు అంత సులభం కాదు. స్థానిక సంస్థల నియోజక వర్గంలో ఎమ్పీటీసి, జడ్పీటీసి, జిప ఛేర్మన్, మునిసిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, ఛేర్మన్, మేయర్లతో పాటు, మునిసిపాలిటీలో సభ్యత్వం వున్న ఎమ్మెల్యేలు ఓటర్లు. జిల్లాలో మొత్తం 796 మంది ఓటర్లుంటే, అందులో కాంగ్రెస్‌కు 437, తెలుగుదేశానికి 297 మంది వున్నారు. నేరుగా లెక్కతీసి చూస్తే, రెండు పార్టీల మధ్య 140 ఓట్ల తేడా వుంది. అయితే సిపిఎం (25), బిజెపి (12), వంటేరు వేణుగోపాలరెడ్డి అభ్యర్థులు (4), స్వతంత్రులు (26) వున్నారు. వీరిలో ఎవరెవరు ఎవరి పక్షంగా చేరుతారో ఇప్పుడే చెప్పలేము. సిపిఎం, బిజెపి, స్వతంత్రులలో కొంత భాగం తెలుగుదేశానికి మద్దతు ఇస్తే మాత్రం పరిస్థితి తారుమారౌతుంది. పోటీ తీవ్రాతి తీవ్రంగా వుంటుంది.

అయితే ఈ ఎన్నికలో పార్టీ చిహ్నం వుండదు. విప్ పనిచేయదు. అందువల్ల పార్టీ నియమానుసారం ఓటింగ్ జరపడం కష్టం. ఎమ్పీటీసిలు, మునిసిపల్ కౌన్సిలర్ల మీద ఎమ్మెల్యేల పలుకుబడి ఎక్కువ. వారు ఎటు చెప్తే అటు తిరుగుతాయి ఓట్లు. ధన ప్రభావం కూడా జాస్తిగానే వుండబోతుంది. రాఘవేంద్ర బంగారు పిచ్చుక వంటి వాడు. ఎంత ఖర్చుకూ వెనుకాడవలసిన అగత్యం లేనివాడు. అందువల్ల ఈ ఎన్నికలలో ఓటు రేటు లకారాలలో పలికినా ఆశ్చర్యం వుండక పోవచ్చు. గెలుపు ఓటముల గురించి ముచ్చటించే సమయం కాదిది; ఆ ముచ్చటేదో పై వారం చూసుకుందాం.

సరస్వతి పూజ

4వ పేజీ కొరవ

యాకుందేందు తుషారహార ధవళ
యాశుభ్ర వస్త్రాన్వితా
యావీణా వరదండమండితకర
యాశ్వేత పద్మాసన
యాబ్రహ్మాచ్యుత శంకర ప్రభృతిభి
దేవై సదాపూజితా
సామంపాతు సరస్వతి భగవతి
పూర్ణేందు బింబానన

అంటూ సరస్వతిదేవిని పూజించిన వారికి మంచి విద్యాబుద్ధులు కలుగుతాయని అర్చకులు శేఖరశర్మ చెబుతున్నారు.

నెల్లూరు ముచ్చట్లు

3వ పేజీ కొరవ

కొత్తగా కట్టిన గుడి కావడంతో పెద్ద మొత్తాన్ని ఆశించి దొంగలు ఇంత దారుణానికి తెగబడి వుండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. చెన్నకు చెందిన కుంజర ముఠా ఇటువంటి దొంగతనాలు చేయడంలో సిద్ధహస్తులన్న సమాచారం అందుకొన్న పోలీసులు ఆ వైపుగా దర్యాప్తు చేస్తున్నారు.

మరణం

సంగం గ్రామంలోని సంగమేశ్వర స్వామి దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు ఛేర్మన్ కంటాలత్తిన పట్టాభి రామిరెడ్డి (72), 24తేది మరణించారు. దేవస్థానం అభివృద్ధికి ఆయన విశేషంగా కృషి చేశారు. నెల్లూరులో తిరుగులేని దంతవైద్యుడు కొండారెడ్డి, పట్టాభిరామిరెడ్డి మేనల్లుడే. ఆత్మీయుని కోల్పోయిన వీరి కుటుంబానికి మా సానుభూతి.

కులం మచ్చ

మొదటి పేజీ కొరవ

తీర్చలేదు; తీర్చే అవకాశం కూడా లేదు. మాట సామెతకు ఇచ్చిన హామీ ఆసరాతో దీక్ష విరమించి వేశారు. సిపిఎం వంటి పార్టీలు, రాఘవులు వంటి నాయకులు కూడా ఇటువంటి చవకబారు రాజకీయ నాటకాలాడడం ఎంతవరకు సమంజసం?

కుచేల కూలీలు

9వ పేజీ కొరవ

గృహాలు నిర్మించాలని వినతి పత్రాలు సమర్పించారు. జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్‌లుగా బాధ్యతలు తీసుకున్న అనేక మందిని కలిసి పలు దఫాలు వినతి పత్రాలు అందజేసి అభ్యర్థించినా తమ బాధలను పట్టించుకోలేదని కూలీ బ్రాహ్మణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో శవాలను మోసే బ్రాహ్మణులు వుండే వారని, కొత్తగా వచ్చిన శ్మశాన శకటాలతో ఈ మోత కూలీ పోయిందన్నారు. కర్మకతువులకు ప్రత్యేకంగా హాజరయ్యే బ్రాహ్మణ కూలీలున్నారంటే వినేందుకే కాస్త ఆశ్చర్యం కలుగుతుంది.

దేవాలయాల్లో పూజారులుగా పనిచేస్తున్న బ్రాహ్మణులు ఆర్థికంగా నిలదొక్కుకొని, అన్ని వసతులు పొందుతున్నారు. కూలీ బ్రాహ్మణులు మాత్రం కూలీకి ఎవరైనా వచ్చి ఎప్పుడు పిలుస్తారని వెయ్యి కళ్లతో నిత్యం ఎదురు చూస్తుంటారు. కూలీకి వెళ్లే బ్రాహ్మణులకు చేయూత ఇచ్చి అన్నివిధాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులపై వుంది.

బ్రాహ్మణులు అంటే చులకన

బ్రాహ్మణులు అంటేనే సమాజంలో ఇతర వర్గాలకు చులకన. బ్రాహ్మణులలో పూట కూడా గడవని వారు అనేక మంది వున్నారు. బ్రాహ్మణులంతా ఆర్థికంగా స్థితిమంతులనే భావం ప్రజల్లో వుంది. ఇది వాస్తవం కాదు. పూట గడవని వారి గురించి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదు. కేవలం బ్రాహ్మణులు అనే ముద్రవేసి ప్రభుత్వం ఎటువంటి సౌకర్యాలు కల్పించక పోవడం బాధాకరంగా వుంది.

– సురేంద్ర, నెల్లూరు

మా బాధలను పట్టించుకోలేదు

శుభకార్యాలు, కర్మకాండలు నిర్వహించేందుకు కూలీకి వెళ్లే పేద బ్రాహ్మణుల బాధలు గురించి అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. స్వంత ఇళ్ల లేక అద్దె ఇళ్లల్లో వివసిస్తూ మా పిల్లలను చదివించుకోలేక పోతున్నాం. ప్రభుత్వం ఇకనైనా స్పందించి కూలీ బ్రాహ్మణులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి.

– గుంటూరు వెంకటనారాయణ, నెల్లూరు

చెప్పుల సోయగం

8వ పేజీ కొరవ

వున్నాయి. మడిమల నొప్పులతో బాధపడేవారు, అరికాళ్ల మంటలు, కాళ్ల వగుళ్లు, ఆనెలతో బాధపడేవారు వైద్యుల సలహాపై మెడికేటెడ్ చెప్పులను వాడుతున్నారు. వారికోసం ఎంసిఆర్, ఎంసిపి, లైట్‌వెయిట్ చెప్పులు వివిధ మోడల్స్‌లో లభ్యమవుతున్నాయి. మెడికేటెడ్ చెప్పులు మూడు వందల నుంచి ఆరు వందల రూపాయల ధరల్లో వున్నాయి. హైహీల్స్, పాయింటెడ్ హీల్, ఫ్లాట్‌ఫామ్ హీల్ చెప్పులు రెండు వందల యాభై రూపాయల నుంచి నాలుగు వందల్లోనూ, పాయింట్ హీల్, పెన్సిల్ హీల్, గ్లాస్ హీల్, బెల్ట్ చెప్పులు నాలుగు వందల రూపాయల నుంచి ఆరు వందల రూపాయల్లో దొరుకుతున్నాయి. పేసు దుస్తులు, రంగులను బట్టి డ్రస్సులకు మ్యాచ్ అయ్యే విధంగా రకరకాల రంగుల్లో దొరికే చెప్పులను ధరించేందుకు మహిళలు ఇష్టపడుతున్నారు.

సర్ఫ్

7వ పేజీ కొరవ

సోర్స్ పాయింట్, మెయిన్ పైపులైన్ ఈ పథకంలో భాగంగా నిర్మిస్తారు. ఆత్మకూరు ప్రజలు దాహార్తి తీరనున్నా ట్రాఫిక్ సమస్య మాత్రం పెరుగుతోంది. పట్టణంలోని మెయిన్ బజారు దురాక్రమణలకు గురికావడం వల్ల ట్రాఫిక్ సమస్య ఎదురవుతుంది. పోలీసులు ఈ సమస్యపై దృష్టి సారించాల్సి వుంది.

ఆర్థిక మండళ్లు

13వ పేజీ కొరవ

ఇవ్వడం బాధాకరంగా వుందని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం సాగులో వున్న భూములకు ఎకరాకు లక్ష, బీడు భూములకు 50వేలు వంతున నష్టపరిహారం ఇవ్వడానికి అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగా ఈ నెల 11తేదీన 129 ఎకరాల 49 సెంట్లకు, 120 మందికి కోటి 50 లక్షల రూపాయలు రైతులకు పంపిణీ చేశారు.

ఇదిలా వుండగా భూములను సర్వే చేయడంలో రెవెన్యూ అధికారులు అక్రమాలకు పాల్పడ్డారు.

అశ్రుతర్పణం



జననం : 11.9.1966
మరణం : 29.2.1988

చిన్న వయస్సులోనే మాకు దూరమైన మా చిన్ని
పెనుబల్లి గిరిధర్
స్వర్గస్థుడై 28.2.2007తేదికి 19 ఏళ్లు నిండుతాయి. మా చిన్ని పవిత్రాత్మకు పైనున్నచోట చిరశాంతి కలగాలని ప్రార్థిస్తూ అశ్రుతర్పణం సమర్పిస్తున్నాము.
ఎప్పుమరువలేము
తల్లిదండ్రులు
పెనుబల్లి శ్రీనివాసులు, వసుంధర
రెవిన్యూ కాలనీ, నెల్లూరు
అన్నలు - వదినలు
జతేంద్ర - మీలని
దిద్రధర్ - విజయలక్ష్మి
అక్క - బావ నీమీతి - మిల్లికార్జున

ప్లాట్లు అమ్మబడును
నెల్లూరు జిల్లా, ముత్తుకూరు కృష్ణపట్నం పోర్టుకు అతి సమీపంలో (అనగా 200 మీ. దూరంలో) డైరక్టర్ టౌన్ ప్లానింగ్ అప్రూవల్ కలిగిన లే అవుట్‌తో 8 ప్లాట్లు మాత్రమే మిగిలి ఉన్నది. వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోగలిగిన వారికి ఆఫర్ ధర లంకణం 18వేల రూ.లు మాత్రమే.
సంప్రదించండి
93471 10510, 93468 24199

ఈ ఓటమి ఏ భవితకు సంకేతం?

విశాఖపట్నం, రాజమండ్రి మునిసిపల్ ఎన్నికలలో పార్టీకి ఎదురైన ఓటమి కాంగ్రెస్ వాదులందరినీ కలచి వేస్తున్నది. అసెంబ్లీ సమావేశాలు జరిగే సమయంలో ఈ పరిణామం సంభవించడంతో ఎమ్మెల్యేలందరిలో ఇది తీవ్రమైన చర్చకు దారి తీస్తున్నది. ఓట్ల లెక్కింపు ఫలితాలు వెలువడుతున్న సమయంలో ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే ముఖంలో కూడా కత్తివేటుకు నెత్తురు చుక్క లేదు. రాజ్యాలు కోల్పోయిన రాజుల వలె దీన వదనాలతో కన్పించారు వారు. బొబ్బిలి లోక్‌సభ స్థానంలో చావుతప్పి కన్ను లొట్ట బోయినట్లు గెలిచిన రోజే ఎమ్మెల్యేలలో ఒక విధమైన గుబులు కల్గిందన్నది నిజం. ప్రజలలో ప్రభుత్వ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయన్న వాదనకు అదొక సూచన అని భావించారు ఆ రోజు. ఈ మునిసిపల్ ఎన్నికల ఓటమితో అది సూచన కాదు, నిజం అని ధృవపరచినట్లింది. ఇదే ధోరణి కొన సాగితే రెండేళ్ల తర్వాత జరుగనున్న ఎన్నికలలో తమ పరిస్థితి ఏమిటి అన్నది వీరి ఆందోళనకు కారణం. పులి మీద పుట్ర వలె పంజాబు, ఉత్తరాంచల్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలోను కాంగ్రెస్ దారుణంగా ఓడిపోయింది.

అధిష్టానం కోటా?

శాసనసభ్యుల నియోజక వర్గం నుంచి జరగనున్న శాసనమండలి ఎన్నికలకు ముగ్గురు అభ్యర్థుల పేర్లు తామే చెప్తామని కాంగ్రెస్ అధిష్టాన దేవతలు ముఖ్యమంత్రికి సమాచారం పంపించారట. ఒక మహిళ, ఒక మైనారిటీ, ఒక బిసి అభ్యర్థిని తాము ఎంపిక చేస్తామని; తతిమా స్థానాలకు మాత్రమే మీ పేర్లు పంపాలని వర్తమానం ఇచ్చారట ఢిల్లీ పెద్దలు. వైఎస్ ముఖ్యమంత్రి అయిన తర్వాత, ఇంద్ర ప్రస్థం నుంచి ఇటువంటి నిర్దయాలు రావడం ఇదే ప్రథమం. పిసిసి అధ్యక్షుడు కె.కేశవరావు తన పేర్లను ఢిల్లీ ద్వారా పంపే ప్రయత్నమే ఇదని ముఖ్యమంత్రి వర్గీయుల అనుమానం. అదే నిజం కూడా కావచ్చు.

ఎమ్మెల్యేలలో నెలకొంటున్న ఈ భయాలు ఎటు దారితీస్తాయోనన్నది ఇప్పుడు అందరూ చర్చిస్తున్న అంశం. ఇంతకాలం కత్తికి ఎదురు లేదన్నట్లుగా అధికారం చలాయించిన ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డికి కూడా దీనివల్ల గడ్డు పరిస్థితులు తప్పవని అందరూ అంగీకరిస్తున్నారు. శాసనమండలి స్థానిక సంస్థల ఎన్నికలలో ఆ వైఖరి స్పష్టంగా కన్పడి పోయింది. ఈ మూడేళ్లలో ఏ ఎన్నికలోనైనా ముఖ్యమంత్రి చెప్పిన మాట, చేసిన ఎంపికను ప్రశ్నించే ధైర్యం ఏ ఎమ్మెల్యేకి కూడా లేదు. ఆయన ఏది చెప్తే దాన్ని శిరసావహిస్తూ వచ్చారు. కానీ శాసనమండలి ఎన్నికలలో ముఖ్యమంత్రి ఒకటికి పదిసార్లు స్వయంగా పిలిచి, ఫోన్ ద్వారా చెప్పినా కాంగ్రెస్ తిరుగుబాట్లు ఆగడం లేదు. నెల్లూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో ఎమ్మెల్యేలను నియంత్రించడం ముఖ్యమంత్రి తరం కాలేదు.

ఇటీవల జరిగిన ఎన్నికలలో వచ్చిన ఫలితాలే రెండేళ్లో తర్వాత జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో వస్తే ఎలాగన్న ఆందోళన ఎమ్మెల్యేలలో నెలకొంది.

చిత్తూరు వంటి చోట్ల కూడా వారి ఒత్తిడికి ఆయనే తలవొగ్గ వలసి వచ్చింది. విశాఖ కార్పొరేషన్ మేయర్ ఎంపికలో వైఎస్ వర్గం, టిఎస్ఆర్ వర్గం అంటూ ముఠాలు ఏర్పడ్డాయి.

అసెంబ్లీ సమావేశాల తర్వాత మంత్రివర్గ విస్తరణ జరపక తప్పదన్న వార్తల నేపథ్యంలో, ఈ పరిణామాలు ముందు ముందు రాష్ట్ర రాజకీయాలను ఎంత గందరగోళ పరుస్తాయోనని భయపడుతున్నారు పరిశీలకులు. ఎమ్మెల్సీ టిక్కెట్ల మీదనే అంత బహిరంగంగా తిరుగుబాట్లను ప్రేరేపించిన వారు, రేపు మంత్రి పదవులు రాలేదన్న అక్కసుతో ఎంత ఆగానికి దిగుతారోనన్నది భయం.

రాష్ట్ర ప్రజలలో తన పలుకుబడి తగ్గలేదని; ఓట్లు తెచ్చి పెట్టే సామర్థ్యం తనకింకా వుందని ఏదో ఒక రూపంలో రుజువు చేసుకొంటే తప్ప ముఖ్యమంత్రికి మళ్లీ పార్టీ మీద పట్టు దొరికే పరిస్థితి కన్పించడం లేదు.

చంద్రబాబు నవ్వాడోచ్...!

నవ్వుకు, చంద్రబాబుకు అణుమాత్రం స్నేహం లేదన్న సంగతి అందరికీ తెలుసు. నవ్వడం అంటే మహా కష్టం ఆయనకు. మొగమాటానికి నవ్వ వలసి వచ్చినా పెదవులు కదలకుండా నవ్వినట్లు నటిస్తాడు. అటువంటిది మొన్నొక రోజు అసెంబ్లీలో పెద్దగా, విరగబడి, పకపకా నవ్వాడు చంద్రబాబు. ఉన్నట్లుండి ప్రతిపక్ష నాయకుడి స్థానం నుంచి అంత పెద్ద శబ్దం వచ్చే సరికి స్పీకర్ కూడా గాభరా పడిపోయాడు. తీరా విచారిస్తే, ఆయన్ను అంతగా నవ్వించిన ఘనుడు నాగం జనార్దనరెడ్డి అని తేలింది.



అసెంబ్లీలో ఎవరు మాట్లాడుతున్నా రన్నింగ్ కామెంటరీ చేయడం నాగం జనార్దనరెడ్డికి అలవాటు. ఆ రోజు కూడా కేంద్రం నుంచి వైఎస్ సర్కారు నిధులు తేలేక పోతున్నదని దేవేంద్రగౌడ్ ఆవేశపూరితంగా ప్రసంగిస్తుంటే, నాగం అడ్డం తగిలి, అక్కడ నుంచి నిధులు తెచ్చేదేమిటయ్యా, ఇక్కడ నుంచే అక్కడకు నెల నెలా నిధులు వెళ్తుంటే అని వెటకారమాడాడు. ఆ మాట వినగానే చంద్రబాబుకు ఆపుకోలేని నవ్వు వచ్చిందట. వైఎస్ రాజశేఖరరెడ్డి ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు నెలనెలా ముడుపులు చెల్లిస్తున్నాడన్నది నాగం ఎగతాళి.




నెల్లూరు తెలుగు దేశం నాయకుడు ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి కుమారుడు కృష్ణచైతన్య శ్వేతల వివాహం ఫిబ్రవరి 25వ తేది టిటిడి కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది.

నిందల పాలౌతున్న జన్నత్

ముఖ్యమంత్రి కార్యదర్శి జన్నత్ హుస్సేన్ తరచూ వివాదాలలో చిక్కుకొంటున్నారు. ఆయన మీద ప్రధానంగా వస్తున్న ఆరోపణ - సోమరితనం. ఆయన ఆఫీసుకు రావడమే కష్టమైన విషయం. వచ్చినా ఎవరితోను పెద్దగా మాట్లాడరు. ఫోన్‌లో మాట్లాడడానికి అందుబాటులో వుండరు. సెల్ ఫోన్ ఎప్పుడూ స్విచ్ ఆఫ్ చేసి వుంటుంది. చాలా మంది వున్నత ఐఎఎస్ అధికారులు కూడా ఈ ధోరణికి విసిగి పోతున్నారు. ట్రాన్స్‌కో సిఎండి రేచల్ ఛటర్జీ ఆ మధ్య ఒక రోజు, విద్యుత్‌కు సంబంధించి చాలా ముఖ్యము, అత్యవసరమైన నిర్ణయాలు తీసుకోవలసి వుందని; ముఖ్యమంత్రితో తమకొక సమావేశం ఏర్పాటు చేయమని కోరారట. ఆమెకు అట్లే అని చెప్పి, ఫోన్ పెట్టేసిన జన్నత్ హుస్సేన్ ఆ తర్వాత ఆ మాటే మర్చిపోయాడు. రెండు రోజుల పాటు జన్నత్ నుంచి సమాధానం రాక, ఏమైందో తెలుసుకోవడానికి ఫోన్ చేస్తే ఆయన దొరకక చిరాకు పడిపోయిందామె. విషయం అత్యవసరం కాబట్టి, మరొక జూనియర్ కార్యదర్శి భానుకు చెప్పి, ముఖ్యమంత్రితో సమావేశం నిర్ణయింప జేసుకుని, పని ముగించారు. ఆ సమావేశంలో ఆమె జన్నత్‌పై ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేశారట. ఆమెతో పాటు చాలామంది ఐఎఎస్ అధికారులు కూడా ముఖ్యమంత్రికి ఇదే ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులూ చిరాకు పడుతున్నారు. అయితే ఎందరు ఎంత మొత్తుకున్నా జన్నత్‌లో మాత్రం మార్పు రావడం లేదు. ఈ మధ్య ఆయన రోజుల తరబడి సెల్ ఫోన్ ఆఫ్ చేసి పెట్టేస్తున్నారట.

ఇప్పటికిప్పుడు జన్నత్‌ను మార్చి వేరే వారిని పెట్టుకోవడం వీలుకాని పని; ఆయన్ను నమ్ముకొంటే లేనిపోని అనర్థాలు వస్తున్నాయి. 938 జీవో విషయంలో కూడా తన పేషీ లోపం చాలా వుందని ముఖ్యమంత్రికి అర్థమైంది.

ఉత్తరక్రియలు



శ్రీ కంటాబత్తిన వీట్టాభిరామిరెడ్డి గారు

మాజీ ట్రస్ట్‌బోర్డు చైర్మన్,
శ్రీ సంగమేశ్వరస్వామివారి దేవస్థానం, సంగం

మరణం: 24.2.2007

నిరంతర శ్రమకోర్చి మమ్మల్ని ఉన్నత శిఖరాలకు చేర్చిన మీరు మమ్మల్ని దుఃఖ సాగరంలో ముంచి తిరిగిరాని లోకాలకు తరలి వెళ్లారు. మాపై మీరు చూపిన ప్రేమానురాగాలు మా హృదయాంతరాలలో పదిలపరుచుకుంటాము. దివి నుండి మీ ఆశీస్సులు సదా మాకు ఉండాలని కోరుకుంటూ... మీ ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ...

అశ్రునయనాలతో...

కుటుంబ సభ్యులు

ఉత్తరక్రియలు: తేది 8.3.2007 గురువారం నాడు సంగం గ్రామంలోని మా స్వగృహమున జరుగును. కావున బంధుమిత్రులు తెలియగోరుతాము.

కృతజ్ఞతలు





శేగు షణ్ముగరావు

నెల్లూరు నగర ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు

నెల్లూరు నగర ఆర్యవైశ్య సంఘ ఎన్నికలలో నా విజయానికి అహర్నిశలు కృషి చేసిన మా ప్రియతమ నేతలు, ఆర్యవైశ్య సోదర, సోదరీమణులకు, మిత్రులు, శ్రేయోభిలాషులకు తొలిసారిగా ఆర్యవైశ్య నగర అధ్యక్ష పదవికి పోటీచేసిన నాపై అభిమానం చూపి నన్ను గెలిపించిన ఓటరు మహాశయులకు పేరు పేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. మీరిచ్చిన ఈ ప్రోత్సహంతో నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా నగర ఆర్యవైశ్య సమస్యల పరిష్కారానికి అనునిత్యం పాటుపడతానని తెలియజేసుకుంటున్నాను.

నా ఆశయం

❖ నగర ఆర్య వైశ్యుల చిరకాలవాంఛ అయిన ఆర్యవైశ్య భవన నిర్మాణం ఏర్పాటుకు స్థల సేకరణ-భవనం నిర్మించుట. ❖ ఆర్యవైశ్య సంస్థలు, స్థలాలు ఎండోమెంట్ సొత్తుపంలోకి వెళ్ళి ఉన్నందున వాటి అన్నింటిని పర్యవేక్షించేందుకు నెల్లూరు శాసన సభ్యులు గౌ॥ శ్రీ ఆనం వివేకానంద రెడ్డి గారి సహకారంతో కృషిచేయుట. ❖ మన కులదైవం జగజ్జనని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి వేడుకలలో ఆర్యవైశ్య సంఘ భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేయుట.

Registered : RN 1156 / 57 No. PLG / NL / 9 - 8 / 06



శ్రద్ధాంజలి

నిర్మలమైన మనస్సు,నిండైన చిరునవ్వుతో
మా అందరి మనస్సులలో నిండిన
నీ ఆత్మీయత అనురాగాలు ఎన్నటికి మరువలేనివి

శ్రీమతి నెల్లూరు కవితారెడ్డి, BDS

తేది 24.02.2007 శనివారం స్వర్గస్తులైనారు.

వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

తండ్రి : మోచర్ల సుధాకరరెడ్డి (ముదివర్తిపాళెం) తల్లి : ప్రమీలమ్మ

మామ : నెల్లూరు రవీంద్రారెడ్డి (గోనువల్లి) అత్త : రాజేశ్వరమ్మ


మామ : సన్నపరెడ్డి వేణుగోపాలరెడ్డి మేనత్త : అనిత

మామ : సన్నపరెడ్డి విజయకుమారరెడ్డి మేనత్త : శైలజ

జననం : 01.03.1975 మరణం : 24.02.2007

శ్రీమతి నెల్లూరు కవితారెడ్డి, BDS
W/o నెల్లూరు దిలీప్‌కుమార్‌రెడ్డి

ఉత్తరక్రియలు: తేది 7.3.2007 బుధవారం నెల్లూరు 16-2-454, వేదంవారి అగ్రహారం, 2వ వీధి, విజయమహల్ వద్ద జరుగును.



ఆరవ వర్ధంతి

పూజ్యులు

స్వర్గీయ వేమిరెడ్డి శివకోటారెడ్డి గారు

స్వర్గస్తులై 06.03.2007 నాటికి
ఆరు సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా
వారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య : వేమిరెడ్డి శ్యామలమ్మ

కుమారుడు : వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి
కాంట్రాక్టర్
రామ్మూర్తినగర్, నెల్లూరు

స్వర్గీయ వేమిరెడ్డి శివకోటారెడ్డి గారు
నిర్యాణం: 06-03-2001